RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

www.facebook.com / christavanaadu
www.christavanaadu.weebly.com

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY
REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P, INDIA. Call : 9346960601, 9490866640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 10 సంచిక : 12
ఎడిటర్ : వై.కనకరాజు
2016 ఫిబ్రవరి 1-15
పేజీలు : 8

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధన
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్‌లో జరుగును.



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

సమయము :
సా॥ 5గం॥ల నుండి
8.30 ని॥ల వరకు


అందరికి ఆహ్వానము

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★




ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★

ప్రపంచ చరిత్రలో ప్రభువైన యేసు క్రీస్తును సంపూర్ణంగా తెలియజేయు గ్రంథమే బైబిలు. అందున్నదాన్నిబట్టి జీవానికి అధిపతి యేసుక్రీస్తేయని మనం సులువుగా గ్రహించగలం. జీవమనగా... జీవింపజేసేదని అనగా సమస్త సృష్టిని నడిపించేదని బైబిలు స్పష్టీకరిస్తుంది. జీవంలేని ఏ ప్రాణి అయినా మృత్యువుకు లోనైనట్లేనని మనకు తెలుసు. లోకంలో పేరెన్నికగన్న వారి చరిత్రను అధ్యయనం చేసినా లేక పరిశీలించినా ఒక్క వ్యక్తి తప్ప, ఎవ్వరూ మృత్యువుకులోనైన తర్వాత జీవించినట్లు (బ్రతికినట్లు) కనబడదు. అలా మరణాన్ని జయించి లేచిన వారిగా, మృత్యువు తరువాత బ్రతికి అనేకులకు అగుపడినట్లు మన ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే కన్పడతారు. అందును బట్టి దేవునికి స్తోత్రములు. బైబిలు యేసును గూర్చి సాక్ష్యమిచ్చినట్లు మరే గ్రంథము మరెవ్వరిని గూర్చి సాక్ష్యమివ్వక పోవుట ఒకింత ఆశ్చర్యమే.

2



గర్వం పోయేది జ్ఞానంతోటే.
-డా.కందాడై రామానుజాచార్యులు
హైందవ పండితులు




యేసుక్రీస్తు సేవకు ఆటంకులు శరీర స్వస్థతలను కోరుకునేవారే!
-బ్రదర్ పి. సతీష్‌కుమార్, హైద్రాబాద్.



ఒక కోటీశ్వరుడు మరొక కోటీశ్వరుని తయారుచేయలేడు. అదే ఒక గ్రాడ్యుయేట్ వందమంది గ్రాడ్యుయేట్స్‌ను తయారుచేయగలడు.
- జూ. ఎన్‌టిఆర్
(సాంబ చిత్రంలో)

ఆంధ్రప్రదేశ్ **N**ORTH **E**AST **W**EST **S**OUTH తెలంగాణ

## ....అమరావతి.. అమరావతి...!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిత్యం నానుతున్న పేరు 'అమరావతి'! సియం చంద్రబాబు రాజధాని నిర్మాణం కోసం ఉపక్రిమించినప్పట్నుంచీ.. ఆ పేరు మార్మోగుతుంది. భూసేకరణ దగ్గర్నుంచి నేటి వరకు జరిగే పరిణామాలు చర్చనీయాంశాలే అవుతున్నాయి. ఈ మధ్యే తాత్కాలిక 'సచివాలయం' అంటూ మరో వార్త ముమ్మర చర్చలకు తావిచ్చింది. ఇక్కడే నిర్మాణం అని ఓసారి.. కాదు మరోచోట నిర్మించనున్నామని మరోసారి కేబినేట్ స్థాయి వారే చెబుతుంటే అక్కడి వారికి నమ్మకం సన్నగిల్లదా? అన్న చర్చలు ఊపందుకున్నాయి. ఇంతకూ ఎక్కడ నిర్మిస్తారు.. ఎప్పుడు మొదలౌతుంది.. ఎప్పటికి ముగుస్తుంది.. ఇత్యాది ప్రశ్నలతో జరిగే చర్చలు రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలుగా పరిణమించకుంటే చాలన్నది అభివృద్ధి కోరుకునే వారి ఆకాంక్ష. చూద్దాం.. ఏం జరగనుందో! క్రైస్తవులుగా మనం అందరికి మేలు కలిగేట్లు ప్రార్థనలతో సహకరిద్దాం అంటున్నారు క్రైస్తవనాయకులు.

ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.



స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో

వాక్యాన్వేషణ

కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి.లో
ప్రతిరోజు మధ్యాహ్నం
1:30 ని॥ లకు


వివరములకు : 9 666 444 222

గుంటూరులో...రక్షణ టివి సవాల్.. దౌర్భాగ్యకరం! ( వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో )

## ప్రపంచ ప్రార్థనా దినం (గ్లోబల్ డే ఆఫ్ ప్రేయర్)

__విశాఖపట్నం :__ బిషప్ ఎం.ఎ.పాల్, బిషప్ ఎం.మోహనరావుల ఆధ్వర్యంలో 'ప్రపంచ ప్రార్థనా దినం' ఏర్పాట్ల కొరకు ముందస్తు సమావేశం జరిగింది. తదుపరి సమావేశం ఈ నెల 27న డా.లూక్ చర్చ్ ప్రాంగణంలో జరుపుటకు నిశ్చయించారు. 'ప్రపంచ ప్రార్థనా దినం' ఒకేచోట కాకుండా, గతంలోవలే విశాఖలో జోన్లవారిగా జరుపనిశ్చయించారు. ఈసారి ప్రార్థన జరిగే జోన్లు పెరిగాయనీ చెప్పారు. తదుపరి సమావేశంలో మిగిలిన అన్ని ఏర్పాట్లకు సంబంధించిన విషయాలపై చర్చిస్తారనీ తెలిసింది. ప్రతీయేటా విశాఖలో 'ప్రపంచ ప్రార్థనా దినం' జరిగేందుకు ఇక్కడున్న సేవకుల ఆసక్తే కారణం. తెలుగు రాష్ట్రాల్లో ఈ విషయంలో విశాఖ ముందుందన్నది ఇక్కడి పాస్టర్ల సాక్ష్యం.

## కొత్తగా.. విశాఖ సమాధుల దొడ్డి






రెవ.సి.హెచ్. జార్జ్



రెవ.జి.మాత్యూపీటర్




__విశాఖపట్నం :__ క్రైస్తవుల సమాధుల దొడ్డి (వాల్తేర్ సెమెట్రీ)కి గత కొన్నేండ్లగా సమాధుల దొడ్డికి అధ్యక్షులుగా రెవ.జార్జ్ చీడి, కార్యదర్శిగా రెవ.గొంపాన జాన్‌పీటర్‌లు ఎన్నికైన నాటినుండి అనూహ్యమైన సేవలందిస్తున్నారు. రూపురేఖల్నే మార్చేసారు. ప్రతియేటా ఓ కొత్త ఆలోచనతో ముందుకెళ్తున్నారు. తద్వారా సమాధి కార్యక్రమాలకు వచ్చేవారికి ఎటువంటి అసౌకర్యం కలగట్లేదన్న సాక్ష్యాన్ని వారు పొందుతున్నారు. అందులో భాగంగానే ఇప్పుడు ప్రవేశద్వారాన్ని నవీకరించారు. ఆ చిత్రాలే మీరిక్కడ చూసినవి. ఈమధ్యే విశాఖలో ఓ మిషనరీ కన్ను దీనిపై పడిందని, తనకున్న పరిచయాలతో ఎలాగైనా విశాఖ సమాధులదొడ్డిపై ఆధిపత్యం చెలాయించచూస్తున్నాడని వింటున్నాం. విశాఖ క్రైస్తవులు ఇప్పుడున్న బోర్డు వారే కొనసాగాలని, ఇంకెవరొచ్చినా విభేదిస్తామంటున్నారు. అందుకోసం ఎంతవరకైనా వెళ్తామనీ అంటున్నారు. నూతన రూపుతో ముఖద్వారాన్ని నవీకరించిన బోర్డువారిని అందరూ అభినందిస్తున్నారు.

### అనితరసాధ్యంగా నిర్మాణంగావించబడుతూ... అతి త్వరలో ప్రారంభానికై పరుగులుతీస్తోన్న... శతాబ్దానికి పైబడి చరిత్రున్న...

## సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్!







__విజయనగరం :__ 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ సెక్రటరీగా సేవలందిస్తున్న 'సిమ్స్ మెమోరియల్ ప్లాటినం చర్చ్' నిర్మాణం శరవేగంగా అనితరసాధ్యరీతిన సాగుతోంది. అతి త్వరలో ప్రారంభానికి నోచుకోబోతుంది. సంఘ పెద్దలు, విశ్వాసులు ప్రార్థనా సహకారాలు అందించుటలో ముందుంటారు. అందు సంఘకాపరి, అధ్యక్షులు రెవ.జోసఫ్ ప్రకాశ్ పాత్ర ఎన్నదగిందే. ట్రెజరర్ రెవ.ఎం.ఎ.నాయుడు నిర్మాణ కార్యక్రమాలు ఎంతో జాగ్రత్తగా పర్యవేక్షిస్తుంటారు. సామాన్యుల్లా అన్పించే సంఘస్తులను కలిగుంది 'సిమ్స్ సంఘం'. అయినా విజయనగరంలో అత్యధిక కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తుంది. అవి దిగ్విజయంగా జరుగుటలో సింహభాగం మాత్రం 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ గారిదే అంటారు సంఘస్తులు, విజయనగర ప్రాంతీయులు, ఆయన్ని అతి దగ్గరగా ఎరిగినవారు మరియు ఉత్తరాంధ్ర క్రైస్తవ నాయకులు.

# దేవుని పేరట దగా!

**◆ చొక్కా ముట్టుకుంటే స్వస్థత ఎలా కలుగుతుంది? ◆ దేవుని కార్యాలు గారడీ కార్యాలు కాదు!**


బ్రదర్ పి.జోషి, (హైద్రాబాద్)

దేవుడు హెచ్చాలి, మానవుడు తగ్గాలి. యేసుప్రభువు వారు దేవుడైయుండి శిష్యుల పాదాలు కడిగారు. ఈ విషయాలు మనకు తెలుసు కాని దేవుని వాక్యం మన అనుదిన జీవితంలోనికి తెచ్చుకోవలసి వచ్చినప్పుడు మనము కనబడని గర్వాన్ని చూపెడుతాము. పైకి భక్తి కలిగిన వారముగానే ఉంటాము. ముఖ్యంగా దేవుని పేరట ఎంతో దగా జరుగుతుంది. భక్తి ముసుగులో వేషధారణను చూస్తున్నాము. ఈనాడు అనేకములైన పరిచర్యల్లో మనుష్యుల దగ్గర డబ్బు ఎలా దండుకోవాలి అనేదే కనబడుతోంది. కొన్ని విషయాలు వింటూ ఉంటే హృదయం చాలా బాధపడుతుంది. చొక్కా ముట్టుకుంటె స్వస్థత ఎలా జరుగుతుంది? నాలాంటివాళ్ళు ఈ విషయాలు గూర్చి కొంచెం గట్టిగా చెప్పినా, వ్రాసినా అసూయతో వ్రాస్తున్నాడు అనుకుంటారు. నేను చివరి అంకంలో ఉన్నాను. నాకు ఒకరి గురించి అసూయపడవలసిన పనిలేదు. అసూయ శరీర ఆరోగ్యానికి కూడా మంచిది కాదు అని నాకు తెలుసు. కాని దేవుని వాక్యాన్ని వక్రీకరిస్తూ స్వలాభం కొరకు మనుష్యులను ప్రలోభపెడుతున్నారు అనేదే బాధ. నజరేయుడైన యేసుక్రీస్తు నామము మన దగ్గర ఉండగా మనకు ఇంకొకటి అక్కరలేదు. యేసుక్రీస్తు నామములో ఆయన మహిమ కొరకు మనకు అసాధ్యమైన కార్యాలు కూడ చేయవచ్చు.

జనులను విభ్రాంతి పర్చుచు మనుష్యుల దగ్గర గొప్ప కార్యాలు చేయాలని కొద్దిమంది ఆశపడుతున్నారు. అట్టివారు చేసే కార్యాలను బట్టి ఇతడే గొప్పవాడని కొద్దివారు మొదలుకొని గొప్పవారి మట్టుకు ఇది దేవుని యొక్క మహాశక్తి అని భ్రమిస్తూ వారిని వెంబడించటం ఈ దినాలలో చూస్తూ ఉన్నాము. దేవుని కార్యాలు గారడీ కార్యాలు కాదు. దేవుని కార్యము జరిగేచోట మనుష్యులు చెడుతనము మానుకొని మారు మనస్సు పొంది ప్రభువును వెంబడిస్తారు. మనుష్యులను కాదు వెంబడించేది. మన సంఘానికి వచ్చే సంఖ్యనుబట్టి మనము ఎన్నడూ అతిశయించకూడదు. ఎంతమంది మన సంఘానికి వచ్చినా వారికి సరియైన దేవుని వాక్యాన్ని బోధించి వారిని ప్రభువు దగ్గరకు నడిపించుటయే మన కర్తవ్యం. **(యేసు అనుచరులు పుస్తకంలో బ్రదర్ పి.జోషి (హైద్రాబాద్) రాసిన సంపాదకియంలో కొంత భాగాన్ని పాఠకులకు ఇలా అందించాం.** – ఎడిటర్)

## ‘క్రైస్తవనాడు’ వివరణపై

# ఓఫీర్ గలిబిలి బోధ!



ఈమధ్యే ఓ టివి చానల్లో అపొ.రంజిత్ ఓఫీర్ ‘జరగబోయే సంగతులు’ అంటూ సామాన్యులకే కాదుగాని బైబిల్లో కాస్త పట్టున్నవారికీ అర్థంగాని విధంగా బోధించేస్తున్నారు. అలాంటి ఓ సందర్భంలో ‘మధ్యాకాశం’లోకి ప్రభువొస్తారన్నారు. వెంటనే సర్ధుకొని ‘మధ్యాకాశం’ అన్న పదం బైబిల్లో లేదు. కాని, కొందరు పెద్దలు ఆ పదాన్ని వాడటంవల్ల నేనా పదాన్ని వాడుతున్నానన్నారు. ఆ వెంటనే ‘త్రిత్వము’ అన్న పదం కూడా బైబిల్లో లేదన్నారు. అయినా, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలను బట్టి ఆ పదాల్ని వాడొచ్చన్నారు. ఆ పదాలు బైబిల్లో లేవని, వాటిని సాతాను విత్తిన గురుగులంటూ గతేడాది ‘క్రైస్తవనాడు’లో వివరణిచ్చాం. ఇప్పుడు ఆ విషయాల్ని తన బోధ మధ్యలో అపొ.రంజిత్ ఓఫీర్ మాట్లాడుతూ అవి వాడుట సమంజసమే అన్నట్లు చెప్పుకొచ్చారు.

బైబిల్లో లేవంటూనే ఆ యా పదాల్ని వాడొచ్చు అనుట ఏం బోధ? ఆలోచించాలి! ‘క్రైస్తవనాడు’ ఆ యా పదాలను వివరిస్తూ అవి పలుకుట ఎంత తప్పో రాసింది. దానికి జవాబిచ్చే సాహసాన్ని ఇంత వరకూ ఎవరూ చేయలేదు. బైబిలు ‘భావానికి’ భిన్నమైన పదాలు వాటి అర్థాలు దేవుని ఉద్దేశాలను తెలియపర్చలేవన్నది గమనార్హం!

బోధకులెవరైనా తామింతకు మునుపు చెప్పిన బోధ తప్పని తెలిస్తే సరిచేసుకోవాలేగాని, దాన్నే ‘సత్యమని’ నిరూపింపజూచుట వృధా ప్రయాసేకాగలదు. తుదకు అట్టి వారికి భంగపాటూ తప్పదు. తద్వారావారి అనుచరుల దగ్గరే వారికి ఉన్న విలువా పోతుందన్నది నిర్వివాదం. గతంలో ఎందరో అలానే భంగపాటుకు గురయ్యారు. కొందరైతే మార్చుకున్నారని వింటుంటాం. సరిచేసుకొనుటే క్రైస్తవ లక్షణం. ‘బోధ దేవునిది’. లేనిపోని కాలక్షేప కథలు చెబుతూ పబ్బంగడుపుకునే రోజులకు కాలం చెల్లిందన్నది బైబిల్లో పట్టున్నవారి హితవు. హితోక్తులు వినుట, దైవానుకూల జీవనం సాగించుట లోకానికి చూపుటే శ్రేయస్కరం. ఏ దుర్బోధనూ ‘క్రైస్తవనాడు’ విడువదు. సత్యమైన బోధేంటో వివరించుట ‘క్రైస్తవనాడు’ నైజం. అందెట్టి సందేహం లేదు.


‘క్రైస్తవనాడు’ వచ్చిన తర్వాతే దుర్బోధలను ఖండించే ధైర్యం కొందరికి వచ్చిందన్నది కంటికి కనపడే నిజం. ఇప్పుడైతే చాలామందే ఖండనలతో దుర్బోధకులకు చెమటలు పట్టిస్తున్నారు. అందుకు సంతోషం. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాల్లోనున్న విశ్వాసులకు సత్యం బయల్పడుతోంది. దుర్బోధలను ఖండించుటలోను, “సత్యమేంటో నిర్ద్వంద్వంగా తెలుపుటతో ‘క్రైస్తవనాడు’ కు ముందు, ‘క్రైస్తవనాడు’ కు తర్వాత అనే రోజులు” ఎప్పుడో వచ్చేసాయన్న పాఠకులైన మీ మాటలే మాకో బలం. తనవాక్యాన్నిచ్చి, మనందరి కుటుంబాల జీవన విధానాన్ని అనుక్షణం తీర్చుదిద్దుతున్న దేవునికి స్తోత్రము.

**మనలో తండ్రియైన దేవుడు మరియు కుమారుడైన యేసుక్రీస్తు ఉంటే..** ● విశ్వాసుల్ని బురిడీ కొట్టించి వారిచ్చిన సొమ్ములతో ఎకరాలకు ఎకరాలు స్థలాలు కొనలేం.. మన అతిశయాలకు తగ్గట్లు బిల్డింగుల్ని నిర్మించలేం. ● మోసాలు చేయము.. మోసపోము. ● ఆస్తులకు బదులు ఆత్మల రక్షణ కోసం ఆలోచిస్తాం. ఆస్తులు కూర్చేందుకు అడుక్కోం. ● అపోస్తులుల వలె అనేకుల అక్కరలు తీర్చగలం. దేవుని సేవ విస్తరించేట్లు ప్రార్థించగలం.. పని చేయగలం. తద్వారా కుటుంబాలను కట్టగలం. అవునా? కాదా? ఆలోచించాలి!

(మొదటిపేజీ తరువాయి ) బైబిలు కంటే ముందు... మరణాన్ని జయించిలేచినట్లు ఒక వ్యక్తిని గూర్చి వ్రాసినట్లు మనకు ఎందులోను కానరాదు. అలా వ్రాయాలన్న గొప్ప ఆశ్చర్యకరమైన ఆలోచన ఎవ్వరికి కలుగకపోవుట ఆలోచించవలసిందే! ఎందుకంటే మనుష్యులు మరణిస్తారని తెలుసు. మరిక లేవమని తెలుసు. కాబట్టి ఒక మనిషి మరణాన్ని జయించి లేస్తాడని లేక లేచాడని ఎవరూ వ్రాయుటకు ధైర్యం చేయలేకపోయారన్నది నమ్మొచ్చు. మానవజ్ఞానం చూసినదాన్ని లేక పరిశోధనలో నిజమని నిరూపించబడిన వాటిని గూర్చి మాత్రమే వ్రాయగలదు.

మరణాన్ని జయించి లేచుటనునది మానవ ఊహల్లోకి కూడా వచ్చుటకు అవకాశం లేదని సాధారణంగా చెప్పవచ్చును. ఎందుకంటే మనిషి బ్రతికి ఉన్నప్పుడు, చావుకి లోనవుతున్నప్పుడు వైద్యంతోగాని, మరేవిధంగానైననూ జీవించుటకే ప్రయత్నిస్తాడు. చనిపోయిన తరువాత మిగతా కార్యక్రమాలు ముగించుట కొరకే మిగిలిన వారు ఆలోచిస్తారు, ముగిస్తారు. చనిపోయినవారు మరలా బ్రతికి లేస్తారని జీవిస్తారని నిరీక్షించరు. లోకంలో అనాదిగా ఇలాగే జరుగుతుంది. సుమారు 2000 సం॥ క్రితం మానవుల ఊహకు కూడా అందని, ఆలోచించని సంగతి జరిగి బైబిల్లో వ్రాయబడింది. అదే మన ప్రభువైన యేసుక్రీస్తు మరణించి, సమాధి చేయబడి, మూడవ దినమున లేపబడి (దేవునిచే) ఎందరికో కనబడిన ఆశ్చర్యకర సంఘటన. ఇది చరిత్రలో ఆశ్చర్యకరమైన అతి గొప్ప సంఘటనని ఆనాటి చరిత్రకారులు వ్రాసినదాన్ని బట్టి తెలుస్తుందని పరిశోధకులు, బైబిలు పండితుల అభిప్రాయం. ఈ విషయంపై వచ్చిన తర్జనభర్జనలు ఎన్నని చెప్పగలం.

ఇదొక వివాదాస్పదంగా మారి ఈనాటి లోకజ్ఞానులనుకునే వారి మధ్య అనేక చర్చలకు దారి తీస్తుందనీ అప్పుడప్పుడు మనం వింటుంటాం. కాని ఈ విషయం క్రీస్తును సమాధి చేయు దినాల్లోనే వివాదానికి దారి తీసిందని బైబిలే స్వసాక్ష్యమిచ్చుకుంది. యేసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేచారని అటువంటి వివాదాలకు ఆనాడే బైబిలు జవాబు చెప్పింది. చరిత్రలో ఆధారాలు సంపూర్ణంగా కలిగిన గ్రంథమే బైబిలని మనలో తెలియనిదెవ్వరికి? మరణాన్ని జయించి తిరిగి లేచుటవల్ల యేసుక్రీస్తుని మనం “జీవాధిపతి” అంటున్నాం. ఆయన శరీరధారిగా ఉన్నరోజుల్లోనే పలికిన మాటగా బైబిలునందు వ్రాయబడియున్న లేఖనం ఒకసారి చూద్దాం.




**నేను దాని మరల తీసికొనునట్లు నా ప్రాణమును పెట్టుచున్నాను. ఇందువలననే నా తండ్రి (దేవుని) నన్ను ప్రేమించుచున్నాడు. ★**

పై వాక్యము ప్రభువైన యేసుక్రీస్తునందు నెరవేరినట్లు మనకు తెలుసు. ఆ విధంగా ప్రాణం, తద్వారా జీవంపై తనకున్న పూర్తి అధికారాన్ని లోకానికి కనబర్చిన యేసుక్రీస్తును జీవాధిపతిగా అనేకులకు ప్రకటించుట క్రైస్తవులకున్న ఒకేఒక పని. ఆ పనిని తమ బ్రతుకు కాలంలో నెరవేర్చని వారెవ్వరైనా సరే క్రైస్తవులనబడరని గుర్తెరగాలి. యేసుక్రీస్తు తన ప్రాణమే గాక లాజరు అను తన స్నేహితుని, ఇతరులను కూడా మరణం నుండి లేపినట్లు బైబిలునందు చూస్తాం. అవి అయనే “జీవాధిపతి” అనుటకు రుజువులు.

**యేసుక్రీస్తు లాజరును సమాధిలోనుండి పిలిచి మృతులలోనుండి అతని లేపినప్పుడు ఆయనతో కూడా ఉండిన జనులు సాక్ష్యమిచ్చిరి. ★**

ప్రజల సాక్ష్యం కలిగిన అద్భుతవ్యక్తే మన ప్రభువైన యేసుక్రీస్తు. తన మరణాన్ని తాను జయించి లేవలేనటువంటి వారు జీవాధిపతులెట్లవగలరు? ఆలోచించాలి! యేసుక్రీస్తే జీవాధిపతియని బైబిల్లో మరెన్నో లేఖనాలు సాక్ష్యమిస్తుండగా ఆయనను జీవాధిపతని ప్రకటించుటకు మనకివ్వబడిన బ్రతుకుకాలాన్ని సద్వినియోగం చేసుకుందాం! ప్రభువు అప్పగించిన పని ముగిద్దాం. ఆపై ప్రభువిచ్చు జీతాన్ని పొందుదాం. అందుకు అక్షర రూపంగా ఆనాటి దినాల్లో అపోస్తలుల ప్రకటన సారాంశం కూడా మనల్ని బలపరుస్తూ యుగాంతం వరకు నడిపిస్తూ బైబిల్లో కన్పిస్తుంది. అదేమిటో చూడండి....

**మీరు (యేసుని ఒప్పనివారు) “జీవాధిపతి”ని చంపితిరిగాని దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను అందుకు మేము సాక్షులము. ★**

ఆనాటి యేసు శిష్యులైన అపోస్తలులు పలికిన పై మాటను చదివారుగా! లేఖనాలయందు ప్రభువైన యేసుక్రీస్తుని గూర్చి సంపూర్ణంగా వ్రాయబడి ఉందని మనకు తెలుసు. మనలో అనేకులు లేఖనాలను ఎంతవరకు చదువుచున్నారు? చదివితే సరిపోతుందా? ఎట్టి పరిస్థితులలోను చాలదు సుమా! దేవుని మనస్సుంది బైబిల్లో. అది తెలియాలంటే ఆయన మనసెరిగి మనం బైబిలు చదవాలి. అపుడే మనం “గ్రహించగలం”. లేఖనాలను మనిష్ట ప్రకారం అర్థం చేసుకోరాదు.

ప్రతి అక్షరం జాగ్రత్తగా గమనించి చదివి గ్రహించాలి. లేకపోతే అర్థాలే మారిపోతాయని గుర్తెరిగి బహు జాగ్రత్తగా లేఖనాలను పరిశోధించాలి.

దేవుని మనస్సును దేవుని ఉద్దేశాలతోనే సరిపోల్చాలి. మన ఉద్దేశాలను జొప్పించి కథలు చెప్తూ బోధించు వారెవరైనా ఏదో ఒకనాడు భంగపడవలసిందే.

దేవుడు మనల్ని భంగపడుటకు పిలువలేదని గ్రహించుకుందాం! జీవాధిపతియైన యేసుక్రీస్తును లేఖనానుసారంగా మాత్రమే బోధించుటకు ఇష్టపడదాం. మనమాలాగున బ్రతికితే మన బ్రతుకులు దేవునిలో బహుగా ఫలించుట తథ్యం. తద్వారా దేవుని మహిమను మన బ్రతుకుల్లోనూ కుటుంబాల్లోనూ అనేకులకు కనబర్చగలం. అందువల్ల మాత్రమే క్రీస్తుకు సాక్షులంగా లోకస్తుల దృష్టిలో కన్పడతామన్నది నిజం. ఆమేన్!!

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో ‘క్రైస్తవనాడు’ తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. -ఎడిటర్

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# చలనం

విశ్వమంతా చలిస్తుందన్నది మనమెరిగిందే. విశ్వంలోనున్న సమస్తం చలిస్తుంది. ఆ సమస్తంలోనే మనమున్న భూగోళం ఓ చిన్న భాగం. ఆ చిన్న భాగంలోనే ఉన్న మనం ఆ దృష్ట్యా మరీచిన్న వాళ్లం. అయినా అందులో కూడా మనకంటే చిన్నవి, పెద్దవి, సాధు, క్రూర, జంతు, కీటక, జలచరాలెన్నో కలవు. అన్నీ చలించేవే. విశ్వంలో గల ప్రతి వస్తువూ చలించేదే. రాళ్లు, చెట్లు తప్ప అన్నది మనం చెప్పుకుంటాం. ఈ మహా విశ్వాన చలిస్తూ మిగితా వాటిపై ఆధిపత్యం చలాయించే మనదొక ప్రత్యేక జీవన శైలి. మన జీవన విధానంలో కాలక్రమేణా అనేక మార్పులు, కట్టుబాట్లు, వావి వరుసలు, ఎక్కువ తక్కువ భేదాలు, ధనిక బీద తారతమ్యాలే గాక పారంపర్యాచారములు కొన్ని మన ఎదుగుదలతోబాటు ఎదుగుతున్నాయి. మరి కొన్ని పారంపర్యాచారములు మృగ్యమైపోతున్నాయి. అలా మృగ్యమైపోయే వాట్లో మంచివి ఉండకుండేట్లు, చెడువి మాత్రమే ఉండేట్లు మనమే జాగ్రత్త పడాలి. మన ఎదుగుదలతోబాటు మంచి ఎదగాలి, చెడు తగ్గాలన్నది ప్రాముఖ్యం. విశ్వంలో మనకు కన్పించే, కన్పడని ప్రతి వస్తువూ... తుదకు మనం కూడా నిత్యం చలిస్తూనే ఉంటాం. అదే సృష్టి వైచిత్రి. చలిస్తూ ఓ నాటికి ఎవరికీ కనబడకుండా పోతాం. ఇందులోనూ మనదే ప్రత్యేకం. సృష్టిలో మరే జీవికి లేని భాగ్యం మనకోటుంది. కోటానుకోట్ల జీవులు నశిస్తున్నా వాటిని గుర్తించం. కానీ మనం ఈ లోకం వీడినా అనేక గుర్తులుంచిపోతున్నాం. రాబోవు తరానికి అవి ఓ జ్ఞాపకం. ‘ మనకు ఊహ తెలిసినప్పటినుండి మన చలనం ఎలా ఉందన్నది ఎరుగుతూ చలిస్తుంటే ఆ చలనం వల్ల లభించే జీవితం అనేక తరాలకు మార్గదర్శి. విశ్వంలో మనల్ని ఇంత ప్రత్యేకంగా నిర్మించి జీవింపజేస్తున్న దేవుడు మన జీవిత చలనానికి మార్గనిర్దేశకుడైతే ఆ జీవితం ఈ లోకాన మరింత గొప్పదిగా అనేక తరాల వారికి వెలుగునిస్తుంది’. విశ్వంలో ప్రతి వస్తువూ చలనం కలిగి ఉంటూ అనాదిగా ఆయన ఆజ్ఞను పాటిస్తున్నాయని బైబిలు చెప్తుంది. వాటిలా దేవుడు మనల్ని చేయలేదు. మనల్ని ఆయనవలే స్వయిష్టాలు నెరవేర్చుకొనే స్వతంత్రుల్నిగా చేసారు. దేవుణ్ని నమ్ముట నమ్మకపోవుటన్నదాంట్లో ఎవరిష్టం వాళ్లది. ‘ ఈ లోకంలో మన చలనం ఎలా ఉంటే అందరికీ ఆశీర్వాదకరంగా ఉంటుందో సంపూర్ణంగా తెలియజేసే గ్రంథమైన బైబిలును దేవుడు ఇచ్చారు. ఇది ఆయన ఉచిత కృప. ఆ గ్రంథాన్ని చదివినంత మాత్రాన లాభం లేదు. చదివిన దాన్ని గ్రహించి ఆచరిస్తేనే మనం దేవుని పిల్లలంగా దేవునిచే గుర్తించబడతాం ’. దేవుని సృష్టి చలనంలో ఓ క్రమాన్ని కన్పరిస్తే... ఆయన పిల్లలంగా మనం మరెంత క్రమాన్ని మన బ్రతుకు చలనంలో కన్పరచాలోనన్నది అనుక్షణం గుర్తెరగాలి.



“ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి”

ఎడిటర్ కుటుంబికులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

‘వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును’ అన్న బైబిలు వాక్యాన్ని బట్టి ‘క్రైస్తవనాడు’ స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

‘క్రైస్తవనాడు’ విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ దేవుని మాట × సైన్స్ శాస్త్రజ్ఞుల మాట



భూమ్మీద ఉన్న ప్రతి మనిషి తాను పుట్టిన తరువాత ఎదిగే క్రమంలో అనేక మార్పులకు లోనౌతున్నారని మనకు తెలుసు. అనగా.... ప్రతి మనిషికి రాత్రి 10 గంటలు దాటితే సాధారణంగా కళ్లు మూతలుపడుతుంటాయి. అలాగే తెల్లవారితే ఎవరూ లేపకపోయిన మనకు మెలకువ వచ్చేస్తుంది. అలాగే మనం యౌవ్వనంలోకి అడుగిడుచుండగా శరీరం అనేక మార్పులకు లోనగుట చూడగలరు. అలాగే వయస్సు పెరుగుతున్నకొలది వృద్ధాప్యం అనేది ప్రారంభమౌతుంది. తరువాత మరణంతో ఈ లోకంలో మన జీవనయాత్ర ముగుస్తుంది. ఇది ఆలోచించు అందరికి అవగాహన అవుతుంది. అనేకులు ఆలోచించని సంగతులను గురించి మనల్ని ఆలోచింపజేస్తున్న గ్రంథం బైబిలన్నది మనకు తెలుసు. మన ఆలోచనలవల్ల ఉత్పన్నమైయ్యే ప్రశ్నలలో కొన్ని... జీవిస్తున్న కాలంలో శరీరంలో ఇన్ని మార్పులు ఎందుకువస్తున్నాయి? అలా రావటానికి గల కారణం ఏంటి? అంతెందుకు పుట్టినప్పుడు మన రూపం ఒకలా , పెరుగుతున్న కొలదీ మన రూపం మరోలా మారుతుండుట చూస్తుంటాం. పుట్టినప్పుడు ఉన్న రూపం యౌవ్వనంలో ఉండదు. యౌవ్వనంలో ఉన్న రూపం వృద్ధాప్యంలో ఉండదు. దానికికారణమేంటి? మనం ఒకసారి ఆలోచించగలిగితే మన శరీరంలో కాలం అనేది ఒక యంత్రంలా పనిచేస్తుందని, కాలగమనం మనలను శాసిస్తుందని అర్థమౌతుంది. అందుకే కాలం చాలా విలువైనదని అంటుంటారు. పగటిపూట ఉన్నట్లు రాత్రులు ఉండలేము, రాత్రులు ఉన్నట్లు రేపు ఉండలేము. ఏ రోజుకారోజు కొత్త జీవితం. నిన్న జీవితాన్ని వెనుకకు తేలేము. రేపటి జీవితాన్ని ఊహించలేము. ఇది జగమెరిగిన సత్యం. దీన్ని ఎవరూ కాదనలేరు. జీవితాల్లోనే కాదుగాని యావత్తు ప్రకృతి చక్రం కూడా కాలం మీదే ఆధారపడిఉంది. ఎందుకంటే కాలం అనేది దేవునిది. కాబట్టే బైబిలు ఇలా చెబుతుంది...

**కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు.★**

చదివారు కదా దేవుని మాట. కాలాలు సమయాలు ఆయన స్వాధీనములో ఉన్నాయి. అందుకే ఏ కాలంలో జరిగేవి ఆ కాలంలో జరుగుతున్నాయి. సూర్యునికి నిర్దేశించిన సమయానికి వస్తాడు, వెళ్తాడు. సూర్యుడు రాకపోతే మనకు వెలుగు అన్నదే ఉండదని బైబిలు చెబుతుంది, దీన్ని శాస్త్రవేత్తలు కూడా ఒప్పుకుంటున్నారు. తద్వారా అందరూ నమ్ముతున్నారు.

**భూమిమీద వెలుగిచ్చుటకు ‘అవి’ (సూర్యచంద్ర నక్షత్రాలు) ఆకాశ విశాలమందు జ్యోతులైయుండు గాకనియు పలికెను. ★**

కేవలం భూమ్మీద వెలుగిచ్చుటకు మాత్రమే సూర్యుని సృజించినట్లు దేవుడు వ్రాయించారు. దీన్ని బట్టైనా దేవుడు కాలాలను సమయాలను ఆయన స్వాధీనంలో ఉంచుకున్నారని తేటతెల్లమౌతుంది. కాబట్టే సూర్యుడు తన సమయానికి వస్తున్నాడు. దేవుడు ఏర్పరిచిన కట్టడను సూర్యుడే కాదుగాని ప్రకృతిలో ఉన్న ప్రతి వస్తువు దాటడం లేదు. మరి దేవుడు కాలాలను బట్టే మనుష్య శరీరంలో మార్పులను పెట్టారు. అంటే పుట్టిన ప్రతి మనిషి (దేవుణ్ని నమ్మిన వారైనా, నమ్మని వారైనా) దేవుని చేతిలో ఉన్నారని మనం అర్థం చేసుకోవాలి. కాదంటారా! అవుననే అంటుంది బైబిలు.

**నా కాలగతులు నీ వశములో నున్నవి. ★**

పుట్టకముందు నుండి దేవుని ప్రణాళిక ప్రకారం తల్లి గర్భంలోకి ప్రవేశిస్తున్నాం. తల్లి గర్భంలో 9 నెలలు అతి జాగ్రత్తగా దేవుడు మనల్ని సంరక్షిస్తున్నారు. అలాగే పుట్టిన తరువాత జీవితంలో జరిగే మార్పులు కూడా దేవుని చిత్త ప్రకారమే జరుగుతున్నాయి. కాని అనేకుల జీవనం మాత్రం దేవునికి దూరంగానే ఉందని నేటి సమాజాన్ని చూస్తుంటే అర్థమౌతుంది. క్రైస్తవుల్లోనే అనేకులు దేవుని చిత్త ప్రకారం జీవిస్తున్నామని చెప్పుకుంటున్నారే గాని వారి ఇష్ట ప్రకారం (దేవుని ఇష్టం కాదు) జరిగించుటకు వేగిరపడుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం? ఒకసారి ఆలోచించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

‘క్రైస్తవనాడు’లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రుల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

Online A/C : CHRISTAVANAADU, Current A/C : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsha Nagar Branch, Visakhapatnam - 530 040
IFSC : ANDB0001396

## ఎందుకు?! :

‘క్రైస్తవనాడు’లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించబెడుకన్నది ‘మనలో’ అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో ‘మనలో’ ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! ‘మనలో’ ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసే ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే ‘క్రైస్తవనాడు’లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. ‘నర’లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు ‘పర’లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే ‘నర’లోక రాజకీయ సంగతులు ‘క్రైస్తవనాడు’లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ ‘క్రైస్తవనాడు’ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే ‘క్రైస్తవనాడు’కు అంత ఘనత! అందుకు ‘దేవునికి స్తోత్రం’.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova,
Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
1-15 ఫిబ్రవరి 2016

# తండ్రికి ఇష్టమైన కార్యము

"అయినను నా యిష్టము కాదు, నీ చిత్తమే సిద్ధించును గాక!" - యేసుక్రీస్తు

ఇహలోక ఆశలను తీర్చుకోవాలని తీవ్రమైన వాంఛకంటే ఆత్మ సంబంధమైన నిత్యత్వమును గూర్చిన హృదయవాంఛ దైవచిత్తమును నెరవేర్చును. అంతేకాక దేవుని సంఘమునకు క్షేమాభివృద్ధిని కలుగజేయును. కాబట్టి నీవు ఈ లోకంలో చేసే ప్రతివిధమైన కార్యం నిత్యత్వంలో ప్రతిధ్వనిస్తుంది. యేసుక్రీస్తు ప్రభువు దేవుని చిత్తమును నెరవేర్చుటకు మాత్రమే తన భౌతిక జీవితమును కొనసాగించి యున్నాడు. " నా దేవా, నీ చిత్తం నెరవేర్చుట నాకు సంతోషము'' కీర్తనలు 40:8.

యేసు " ఆయన (తండ్రికి) ఇష్టమైన కార్యము నేనెల్లప్పుడును చేయుదును కనుక ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్టలేదని'' చెప్పెను. తండ్రి ఏమి మాట్లాడుచున్నాడో కుమారుడు కూడా అవే మాట్లాడియున్నాడు. తండ్రి ఏమి చేయుట చూచుచున్నాడో, కుమారుడు కూడా అదే చేసి యున్నాడు. యేసుక్రీస్తు ప్రభువు ఎల్లప్పుడూ తండ్రి సన్నిధికి వెళ్లి ప్రార్థన చేసి ఆయన హృదయమును, ఆయన ఆశయాలను, తెలుసుకొని కేవలం తండ్రి చిత్తప్రకారం చేయుటకే జీవించియన్నాడు. ఆహారం కంటే దేవుని చిత్తమే ప్రాముఖ్యమని యేసుక్రీస్తు ప్రభువు ఉద్ఘాటించియున్నాడు. యేసు వారిని (శిష్యులను) చూచి - "నన్ను పంపినవాని చిత్తమును నెరవేర్చుటకు ఆయన పని తుదముట్టించుటయు నాకు ఆహారమైయున్నది'' అని యోహాను 4:34లో సెలవిచ్చియున్నాడు. యేసుక్రీస్తు ప్రభువును వెంట ఉండి వెంబడించుచున్న శిష్యులు ఆయనను గూర్చి దేవుని యింటిని గూర్చిన ఆసక్తి ఆయనను భక్షించుచున్నదని సాక్షమిచ్చియున్నాడు. ఆయన శిష్యులు - నీ యింటిని గూర్చిన ఆసక్తి నన్ను భక్షించునని వ్రాయబడినట్లు జ్ఞాపకం చేసికొనిరి. యోహాను 2:17.

యేసుక్రీస్తు ప్రభువు ఆత్మ, ప్రాణ, శరీర విషయములలో ముమ్మాటికి తండ్రిని ప్రతిబింబించి యున్నాడు. నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు. తండ్రియందు నేనును, నాయందు తండ్రియు యున్నాము. తండ్రి నాయందు నివసించుచు తన క్రియలు చేయుచున్నాడు అని ఫిలిప్పుతో స్పష్టంగా, ధైర్యంగా చెప్పగలిగారు. నన్ను పంపినవాని చిత్తప్రకారము చేయగోరుదును గాని, నా యిష్టప్రకారము చేయగోరను. ఇది యేసుక్రీస్తు యొక్క సాక్ష్యము. ఆయన రక్షించిన బిడ్డలముగా మనము కూడా మన సొంత ఆశలు నెరవేర్చుటకు జీవించకూడదు. ప్రతి విషయములోను ప్రతి సందర్భములోను దేవుని చిత్తమును గ్రహించుకొని ఆ ప్రకారము జీవించబద్ధులమై యున్నాము. అపోస్తలుడైన పౌలు ఈ సత్యమును బాగుగా గ్రహించి, ఈ విధముగా తెలియజేసి యున్నాడు. "నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరం ఆత్మకును, ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇది యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవి చేయనిచ్ఛయింతురో వాటిని చేయకుందురు. మీరు ఆత్మచేత నడిపించబడిన యెడల ధర్మశాస్త్రమునకు లోనైన వారుకారు. శరీరకార్యములు స్పష్టమైయున్నవి. అవేవనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, వ్యభిచారం, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, బేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలగునవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టివాటిని చేయువారు దేవుని రాజ్యము స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను'' (గలతీ 5:16-21).


బిషప్.ఎం.ఎ.పాల్

"క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని ఇచ్ఛలతోను, దురాశలతోను సిలువ వేసియున్నారు'' (గలతీ 5:24).

అంతేగాక "శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను (నశించిపోయే) పంట కోయును. ఆత్మనుబట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్యజీవమను పంట కోయును'' అని గలతీ సంఘమునకు హెచ్చరిక చేయుచున్నాడు (గలతీ 6:8).

దేవుని చిత్తమును కేవలము ప్రార్థన ద్వారాను, పరిశుద్ధ దైవలేఖనములను క్రమపద్ధతిలో అనుదిన పఠనము చేయుటవలనను తెలిసికొనగలము. పరిశుద్ధాత్మ సహాయం లేనిదే మనము దేవుని హృదయవాంఛలను నెరవేర్చలేము. దావీదునుగూర్చి ప్రభువు - నేను యెష్షయి కుమారుడైన దావీదును కనుగొంటిని అతడు నా ఇష్టానుసారుడైన మనుష్యుడు, అతడు నా ఉద్దేశ్యములన్నియు నెరవేర్చునని సాక్ష్యమిచ్చినట్లు మనలను గూర్చి కూడా సాక్ష్యమియ్యగలడా? దినములు చెడ్డవి గనుక సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందునిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువు యొక్క చిత్తము ఏమిటో గ్రహించుకొనుడి. ఆత్మపూర్ణులై యుండుడి. ఎల్లప్పుడు సంతోషముగా ఉండుడి. ఎడతెగక ప్రార్థన చేయుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము. మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనులవలె కామాభిలాషయందు కాక పరిశుద్ధతయందును, ఘనతయందును తనతన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది ఎరిగియుండుటయే దేవుని చిత్తము. పరిశుద్ధులగుటకే దేవుడుమనలను పిలచెను గాని, అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు. ఈ విషయములను ఉపేక్షించువాడు మనుష్యుని ఉపేక్షింపడు గాని మీకు తన పరిశుద్ధాత్మను అనుగ్రహించిన దేవునినే ఉపేక్షించుచున్నాడు. క్రీస్తు శరీరమునందు శ్రమపడెను గనుక మీరును అట్టిమనస్సును ఆయుధముగా ధరించుకొనుడి. శరీరవిషయములో శ్రమపడినవాడు శరీరమందు జీవించు మిగిలిన కాలమందు ఇకమీదట మనుజాశలను అనుసరించి నడుచుకొనక దేవునికి ఇష్టానుసారముగా నడచుకొనునట్లు పాపముతో జోలి ఇకనేమియు లేకయుండును. మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితోకూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు (దేవునికియ్యవలసిన స్థానమును మనుష్యులకు గాని, డబ్బుకి గాని, వస్తువులకు గాని ఇచ్చుటయే ఆత్మసంబంధమైన విగ్రహారాధన) మొదలైనవాటియందు నడచుకొనుచు, అన్యజనుల ఇష్టం నెరవేర్చు చుండుటకు గతించిన కాలమే చాలును. మనలో యుద్ధములును పోరాటములును దేనినుండి కలుగుచున్నవి? మన అవయవములలో పోరాడు మన భోగేచ్ఛలనుండియే గదా! మనం మేలు ఆశించుచున్నాముగాని మనకు దొరకుటలేదు. మన భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో దేవునిని ప్రార్థించినట్లయితే మనకేమియు దొరుకదు. మనలో జారత్వమేగాని, ఏ విధమైన అపవిత్రతయేగాని, లోభత్వమేగాని (పిసినితనం) వీటిపేరైననూ ఎత్తకూడదు. ఇదే పరిశుద్ధులకు తగినది. కృతజ్ఞతవచనమే మనము పలుకవలెను గాని, బూతులైనను, పోకిరిమాటలైనను, సరసోక్తులైనను ఉచ్ఛరింపకూడదు. ఇవి మనకు తగదు. వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహా రాధికుడైనను, లోభియైనను, క్రీస్తుయొక్కయు, దేవునియొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మనకు నిశ్చయముగా తెలుసు. మనము పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నాము. మనము మన సొత్తుకాదు. విలువపెట్టి కొనబడిన వారము. గనుక మన ఆత్మ ప్రాణదేహములతో ఆయనను మహిమపరచ బద్ధులమైయున్నాము. కనుక ఈలోక ఆశలను నెరవేర్చుటలో శాపము, నష్టము, బాధ కలుగుటతప్ప మరియే ప్రయోజనము లేదు. మనము లోకమునకు, లోకమునకు మనము సిలువవేయబడాలి. ప్రతిదినము మనలను పరీక్షించుకొనుచు, మనుష్యులను సంతోషపెట్టువారు చేయునట్లు కంటికి కనబడుటకై కాక, క్రీస్తుదాసులమని ఎరిగి దేవుని చిత్తమును మనఃపూర్వకముగా జరిగించుచు మనుష్యులకు చేసినట్లుకాక, ప్రభువునకు చేసినట్లే ఇష్టపూర్వకముగా సేవ చేయాలి. వాక్యము చెప్పినట్లు అన్నియు చేయదగినవి కావు అన్న సత్యమును మాటిమాటికి జ్ఞాపకము చేసికోవాలి. అప్పుడు మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగును. యేసుప్రభువువలె నా ఇష్టము కాదు. నీ చిత్తమే సిద్ధించును గాక అని చెప్పగలవారమై యుండవలెను.




01 ఫిబ్రవరి

- ❖ క్రీ.శ. 1835 లో సంవత్సరానికి మూడు వేల రూపాయలు తనకు కట్టే ఒప్పందం మీద సిక్కిం మహారాజు డార్జిలింగ్‌ను బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇచ్చేశాడు. ఆ తర్వాత ఆ మొత్తాన్ని రూ. ఆరువేలకు పెంచారు. కానీ 1949లో ఇద్దరు బ్రిటిష్ అధికారులను సిక్కిం రాజోద్యోగులు బంధించడంతో సొమ్ము కట్టడం మానేసిన ఆంగ్లేయులు డార్జిలింగ్‌ను తమ సొంత జాగీరుగా ప్రకటించుకున్నారు.
- ❖ క్రీ.శ 1884లో ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ డిక్షనరీ మొదటి ఎడిషన్ విడుదలైంది.

02 ఫిబ్రవరి

- ❖ క్రీ.శ. 1880లో ఇండియానా (అమెరికా)లో తొలిసారిగా వీధుల్లో విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు.
- ❖ క్రీ.శ. 1989లో కాబూల్ నుంచి సోవియెట్ సేనలు వైదొలగడంతో తొమ్మిదేళ్ల ఆఫ్గాన్ - రష్యా యుద్ధం ముగిసింది.

04 ఫిబ్రవరి

- ❖ క్రీ.శ. 1944లో రెండో ప్రపంచ యుద్ధం - బర్మా వద్ద భారత సైన్యంపై జపాన్ సైనికులు దాడులకు దిగారు.

05 ఫిబ్రవరి

- ❖ క్రీ.శ. 1961లో సండే టెలిగ్రాఫ్ పత్రిక మొదటి సంచిక వెలువడింది.

08 ఫిబ్రవరి

- ❖ క్రీ.శ. 1900లో ద హేగ్‌లో ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ కోర్టును స్థాపించారు.
- ❖ క్రీ.శ. 1974లో నాసా నిర్మించిన తాత్కాలిక అంతరిక్ష కేంద్రం స్కైలాబ్ 84 రోజుల గగన విహారం తర్వాత భూమికి తిరుగు ప్రయాణమైంది.

09 ఫిబ్రవరి

- ❖ క్రీ.శ. 1895లో విలియం జి. మోర్గాన్ 'వాలీబాల్' ఆటను కనుగొన్నాడు.

10 ఫిబ్రవరి

- ❖ క్రీ.శ. 1929లో జె.ఆర్.డి. టాటాకు పైలెట్ లైసెన్స్ లభించింది. ఆ లైసెన్స్ పొందిన మొదటి భారతీయుడాయన.

# వైజ్‌మెన్ ఇంటర్నేషనల్... సేవలు!


డా.ఎన్.జయకుమార్రావు


రెవ.వి.కుమార్ దాస్

వైజ్‌మెన్ ఇంటర్నేషనల్ సంస్థ 6 క్లబ్బులను కలిగుంది. ఆ క్లబ్బుల ఆధ్వర్యంలో గత డిసెంబర్, జనవరి నెలల్లో పలు కార్యక్రమాలు జరిగాయి. సంస్థకు సంబంధించిన కార్యక్రమాలన్నీ డా.ఎన్.జయకుమార్రావు పర్యవేక్షణలో డిస్ట్రిక్ట్ గవర్నర్ రెవ.వి.కుమార్‌దాస్ నిర్వహిస్తుంటారు. కార్యక్రమాల్లో దివ్య, చంద్రబాబు, వసంతరావు, ప్రసన్నకుమార్, లెనారా మోహన్ తదితరులు పాల్గొంటూ సహకరిస్తుంటారు. జరిగిన కార్యక్రమాలు : క్రిస్మస్ ఆరాధన 'వైయంసిఏ'లో జరిపారు. ఈ నెల 9న మెడికల్ క్యాంప్, ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసారు. పలు సేవా కార్యక్రమాలనూ నిర్వహించారు. డా.జయకుమార్రావు శ్రీమతి జ్ఞాపకార్థం (31 జనవరి) రెవ.రవిశాస్త్రి ఆధ్వర్యంలో నడుపబడుతున్న అనాధాశ్రమంలో పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసారు. విశాఖ శివారు ప్రాంతం మారికవలసలోనున్న అనాధాశ్రమ పిల్లలకు బట్టలు, బియ్యం పంపిణీ చేసారు. తమ సంస్థ తరపున ఇలాంటివెన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుంటామని సంస్థ డిస్ట్రిక్ట్ గవర్నర్ వి.కుమార్‌దాస్ 'క్రైస్తవనాడు'కు తెలిపారు.

# క్రీస్తు సంఘము దుర్బోధలు చెయ్యదు! చెయ్యదు!! చెయ్యదు!!!

ప్రముఖ పక్ష పత్రిక "క్రైస్తవనాడు" అక్టోబర్ 2015 మొదటి పక్షసంచికలో ప్రచురితమైన అంశాలు పూర్తిగా సత్యదూరమైనవి.

1. క్రీస్తు సంఘము ఎల్లప్పుడు బైబిలును మాత్రమే బోధిస్తుంది. బైబిలు బోధను మాత్రమే అంగీకరిస్తుంది. కలిపి చెరిపె విధానాలు అనుసరించదు. గ్రహించగలరు. బైబిలు మౌనంగా ఎక్కడ వుంటే క్రీస్తు సంఘము కూడా మౌనముగా వుంటుందిగాని కల్పితాలు చెప్పదు.

2. ఇతర శాఖల వారు వస్తే వారికి మళ్ళీ బాప్తిస్మాలు యిస్తారనేది మరో ఆరోపణ. ఎఫెసి 4:4 ప్రకారం బాప్తిస్మము ఒక్కటే. అయితే అది దైవవాక్యానుసారమైనదైయుండాలి. అందువల్ల మరల బాప్తిస్మము ఇచ్చుట జరుగుతుంది. తప్పు యిది మా విధానంకాదు. బైబిలు గ్రంథము అపోస్తులుల కార్యములు 19:1-5 పరిశీలిస్తే ఎందుకు అచ్చట వారు మరల బాప్తిస్మము తీసికొన్నారో అర్థంకాగలదు. బాప్తిస్మము ఎందుకు తీసికొనాలో తెలియకుండా తీసికొనుట దేవుని చిత్తము కాదు. ఎఫెసి 5:15-17 చూడండి.

3. సత్యము వ్రాసి యిచ్చుటకు క్రీస్తు సంఘము ఎన్నడు వెనుకాడదు. ఎన్నో అంశాల మీద ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేస్తుంటుంది. ఇవి కావలెనంటే సమీప క్రీస్తు సంఘములో సంప్రదించవచ్చు.

4. తమకు తామే మీటింగులు పెట్టుకొంటూ చెప్పినవే మళ్ళీ మళ్ళీ చెప్పుకుంటారనేది మరోవాదన. మానవుడు తిన్నదేతింటాడు ఎందుకు? బహిరంగ పురుషుడు (అనగా శరీరము) బలంగా వుండాలనేకదా! అటులనే అంతరంగ పురుషుడు (ఆత్మ) బలపడాలంటే ఆత్మీయాహారము (వాక్యము) అనేక సార్లు భుజించాలి. అప్పుడే అపవాదికి లోబడకుండా వుంటాడు. ఈ ఉద్దేశ్యంతోనే మీటింగులు (క్లాసులు) ఏర్పాటు చేస్తారని గమనించగలరు. ఇంకా ఎన్నో వ్రాయవచ్చుగాని స్థలాభావం చేత వ్రాయుటలేదు. వాక్యాసక్తిగలవారు ఏదైనా క్రీస్తుసంఘము వారిని సంప్రదిస్తే తెల్సుకోగలరు. క్రీస్తుసంఘము అనగా సత్యమునకు "స్థంభము"కాని అసత్యమునకు నిలయంకాదు.కావునదయవుంచి తొందర నిర్ణయాలు తీసుకొని దైవాశీర్వాదములు కోల్పోకూడదని ప్రేమతో కోరుతున్నాము.

గౌ॥ఎడిటర్ గార్కి మా మనవి. వివాదాస్పద అంశములు ప్రచురణార్థం తమయొద్దకు వస్తే అవి పంపిన వారి పూర్తి చిరునామాతో మాత్రమే ప్రచురించండి. తమ పత్రికలో "ఎడిటోరియల్" గాని "చాకిరేవు" వంటి శీర్షికలతో వ్రాసే అంశాలు పూర్తిగా బైబిలు బద్ధమే అని మేము మిక్కిలి ఆనందిస్తున్నాము. తమరి "నిర్మొహమాటతత్వమునకు" మా జేజేలు. పంపిన వారి పేర్లు తెలియజేయనట్లయితే అట్టి అంశాలు తమ పత్రికలో ప్రచురించి తమ పత్రికపైవున్న విశ్వాసమును వమ్ముచేసికొనవద్దని ప్రేమతో అభ్యర్థిస్తున్నాము.

ధన్యవాదములతో....

**- సువార్తికులు బ్రదర్ కె.యు.ఎం.ఆచారి, బ్రదర్ ఎస్.ఆర్.కవిత** (విశాఖపట్నం), ఆంధ్ర మరియు తెలంగాణ క్రీస్తుసంఘ సువార్తికులు.

# 'క్రీస్తుసంఘం' వారి స్పందనపై 'క్రైస్తవనాడు' ప్రతిస్పందన

'క్రీస్తుసంఘం' సంబంధీకులు బ్రదర్ ఆచారి, బ్రదర్ కవిత స్పందించిన దానికి సంఖ్యాపరంగా వివరణ.

1) ఎ) 'క్రీస్తుసంఘము' ఒక్కటే కాదు నేడన్ని సంఘాల బోధకులు అలానే అంటున్నారు. అందుకే వాక్యాసక్తిపరులు అందరి బోధల్ని పరిశీలిస్తున్నారు. అందరిలానే వారి వివరణలను 'క్రైస్తవనాడు' ప్రచురిస్తుంది.

బి) బైబిలు ఎక్కడ మౌనంగా ఉంటే అక్కడ క్రీస్తు సంఘము మౌనంగా ఉండటమంటే ఏంటి? అలా మౌనంగా ఉన్న సందర్భాలు బైబిల్లో ఎన్నున్నాయి? తెలుపగలరా? మౌనంగా బైబిలుంటే కల్పితాలు చెప్పదన్నారు కల్పితాలు ఎవరు చెబుతున్నారు?

2) బాప్తిస్మం ఒక్కటే అంటోంది బైబిలు. ఒకసారి పూర్తిగా మునిగే బాప్తిస్మాన్ని తండ్రి కుమార పరిశుద్ధాత్మల నామములోకి ఎవరు ఎక్కడ తీసుకున్నాచాలన్నది వాక్యాసక్తిపరుల వివరణ. అలా బాప్తిస్మం ఇవ్వమని చెప్పిందే యేసుక్రీస్తు. సిద్ధాంతాల ప్రకారం బాప్తిస్మాలుండవన్నది నిజం.

క్రీస్తుసంఘం వారిచ్చిన వాక్యాల్లో అపో.కా. 19-1-5 వరకు ఉన్నది పరిశుద్ధాత్మను ఎరుగని వారిని గురించి. నేటి దినాల్లో 'పరిశుద్ధాత్మ'ను గురించి వినని వారు సంఘంలో ఉన్నారనుటెంత నిజం? ఆలోచించాలి!

అలాగే ఎఫెసీ. 5:15-17లో ఉన్నది కేవలం బాప్తిస్మాలు తీసుకొంటున్న వారికే వర్తించదు. యావత్ క్రైస్తవులందరికీ వర్తిస్తుంది. పై రెండు వాక్యాలను వారెందుకు ఉటంకించారో!

3) 'క్రైస్తవనాడు' ఎడిటర్‌గా నేను స్వయానా చాలామందిని కలిసాను. బోధల్లో తేడాలన్పించే విషయాలపై సత్యాసత్యాలను పాఠకులకు తెలిపేందుకు రాసివ్వమన్నాను. కనీసం ఈ మెయిల్ అయినా చెయ్యమన్నా. అందుకు దేవుడే సాక్షి. వారెవరూ ఇప్పటివరకూ రాసివ్వలేదు పూర్తిగా! ఇది చదివిన తర్వాతైనా ఇస్తే సంతోషమే. ప్రచురిస్తాం.. తద్వారా పాఠకులు సత్యాసత్యాలేంటో ఎరిగేందుకు అవకాశమిచ్చిన వారవుతారు.

4) కొన్ని విషయాలు 'క్రీస్తు సంఘము'లోనున్న వారికి మొదట్లోనే తెలుపుతారు.. తెలుస్తాయి. ఉదా : ◆ **వాయిద్యాలు వాడరాదు ◆ స్త్రీలు సంఘాల్లో మౌనంగా ఉండాలి.. బోధించ కూడదు ◆ ఇతర డినామినేషన్లవారి బోధలతో ఏకీభవించకూడదు ◆ వారి మీటింగుల్లో పాల్గొనరాదు ◆ వారికి శుభమని చెప్పరాదు.**

వీటిపై క్రీస్తుసంఘస్తులు ఇతర డినామినేషన్లవారితో బహిరంగంగానే మాట్లాడుతుంటారు. అయినా మళ్ళీమళ్ళీ మీటింగులు పెట్టుకొని అవే అంశాలను బోధిస్తుంటారన్నది వారెరుగంది కాదు. కొత్త విషయాలెన్నో ఉన్నా వాటిని గురించి గాక ఇతరులను బట్టి వీరు మాటి మాటికీ పై వాటికి సంబంధించిన వివరణలు తెలిపేందుకే ఎక్కువసార్లు కూడుట వారికే తెలిసిన సంగతే! ఒకే అంశాన్ని తెలిసిన వారికే మళ్ళీమళ్ళీ తెలిపేందుకు మీటింగులు పెట్టుట తెలియంది కాదు. అలాగే క్రీస్తు సంఘాల్లో ఒకరికి భిన్నంగా మరొకరు బోధించుటా వింటున్నాం.

తొందర నిర్ణయాలు తీసుకొని దైవాశీర్వాదాలు ఎవరు కోల్పోరాదన్నదే మా రాతల్లో ఉంటుంది. పరీక్షించి మేలైనదాన్నే చేపట్టాలన్న బైబిలు మాటే మాకోబలం. మేమెన్నడూ దైవాశీర్వాదాలను కోల్పోని రాతల్నే రాస్తాము.. అందుకు వాక్యానుసారమైన మా వివరణలే రుజువు.

'ఎడిటోరియల్స్' 'చాకిరేవు' వంటి శీర్షికల్లో అంశాలు బైబిలుబద్ధమే అని మీరు అభినందించినందుకు 'దేవునికి స్తోత్రము'. మా రాతల్లోగల నిర్మొహమాటత్వానికి 'జేజేలు' చెప్పిన మీ బోటి వారనేకుల ప్రార్థనా సహకారాలే 'క్రైస్తవనాడు'కు, 'మా కుటుంబానికి' తద్వారా వెలువడే రచనల వల్ల 'పాఠకులకు' మరింత ఆశీర్వాదాలు తెస్తాయన్నది మా నమ్మిక. దీనిపై స్పందనను బట్టి మున్ముందు మా వివరణలుంటాయి.

బ్రదర్ ఎస్.ఆర్.కవిత గారు, బ్రదర్ కె.యు.ఎం.ఆచారి గారు నన్నెరిగిన వారే. 'క్రీస్తు సంఘము' సిద్ధాంతాల యెడల మక్కువతో వారీవిధాన స్పందించి తమ స్పందనను 'క్రైస్తవనాడు'కు అందించారు. బైబిల్లో సత్యమేంటో ఎరిగేందుకు ఇటువంటివి మరింత దోహద పడతాయన్నదే అనేకమంది పాఠకుల అభిప్రాయం. బైబిలుకు సంబంధించిన మరిన్ని వివరణలపై ఎవరు స్పందించినా మంచిదే. స్పందించాలనీ కోరుతున్నాం. వాటిని బట్టి సత్యము బయల్పడుతుంది. దుర్బోధకుల నోళ్లు మూతపడతాయి. విశ్వాసులు మోసపోకుండా జాగ్రత్తపడతారు. తమ చరస్థిరాస్తులను పోగొట్టుకోకుండా అనేకుల్ని కాపాడే వారం మనమే కాగలం! ఏమంటారు? - బ్రదర్ వైకెయార్.



పరిశుద్ధాత్మన్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమో బ్రదర్ వైకెయార్ రాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తారు ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. - వాక్యాసక్తిపరులు, తెలుగు రాష్ట్రాలు.

మీరు 'క్రైస్తవనాడు' పేపర్లు మిస్సయ్యారా అయితే
ఈ వెబ్‌సైట్‌ను దర్శించండి.
www.christavanaadu.weebly.com

2006 నుంచి 2015 వరకు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం (లభ్యత ఉన్నంతవరకు)
'క్రైస్తవనాడు' పేపర్లు పిడిఎఫ్ ఫైల్స్ 'A4' సైజులో స్పైరల్ బైండింగ్‌తో సిద్ధంగా ఉన్నాయి కావాల్సినవారు సంప్రదించండి.
సెల్ : 9346960601 / 9490266640


## 7 దినములలో పరిశుద్ధ గ్రంథము నేర్చుకొనవచ్చు

| మొదటి దినము | రెండవ దినము | మూడవ దినము | నాలుగవ దినము | ఐదవ దినము | ఆరవ దినము | ఏడవ దినము |
|---|---|---|---|---|---|---|
| ఆది కాండము, ప్రారంభాలు | నిర్గమ కాండము, ధర్మశాస్త్రము | ప్రధాన యాజకత్వము, ప్రవక్తలు | క్రీస్తే ప్రధాన యాజకుడు | అపొస్తలుల క్రియలు విశ్వాసము | వాక్యము స్థిరపరచు బడుట | క్రైస్తవుడు సంఘము రాజ్యము |

ఆసక్తిగలవారు సంప్రదించండి. ఏ ప్రాంత వాసులైనా నేర్చుకొనవచ్చు.
నేర్చుకోగోరినవారు సమయమును సంపూర్తిగా వినియోగించవలెను. ఉచితముగానే నేర్చుకొనవచ్చు.
గ్రంథము, నోట్సు మీవే. ఇచ్చట ఇవ్వబడవు.

ప్రతి అభ్యర్థి ఒక రోజుకి సుమారు 6గం॥ నుంచి 9గం॥ల సమయాన్ని కేటాయించాలి. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారికి భోజన సదుపాయం మరియు ట్రావెలింగ్ ఇవ్వబడును.



వాక్యోపదేశకులు :
బ్రదర్ డి.వి.ఎస్.ప్రకాష్
(క్రీస్తు సంఘ సువార్తికులు), అనకాపల్లి, విశాఖజిల్లా.
సెల్ : 8985645674, 9505497347.

సమయము :
ఉ॥ 9 -12గం॥ల వరకు
మ॥ 2 - 5గం॥ల వరకు
సా॥ 6 - 9గం॥ల వరకు

"సంఘము ద్వారా తన యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి" (ఎఫెసీ 3:8-11)


## సాతాను తంత్రాలు - వాక్యానుసార విరుగుళ్ళు



| సాతాను యొక్క నామము(పేరు) | లక్ష్యము / గురి | వాడుచున్న ఆయుధములు | ఉద్దేశ్యము | పాతనిబంధనలో ఒక ఉదాహరణ | సాతాను తంత్రమును ఓడించుటకు దేవుడు మనకిచ్చు ఆయుధము |
|---|---|---|---|---|---|
| మోసగాడు<br>యోహాను 8:44<br>అపో.కా. 3:1-7<br>2 కొరింథీ 11:3<br>2 యోహాను 7<br>ప్రకటన 12:9 | మేధస్సు | అబద్ధములు అనుమానములు | దైవ వాక్కును పెడచెవిని పెట్టునట్లును, దేవుని ప్రేమను అనుమానించునట్లును చేయుట | హవ్వ<br>(ఆ.కాం. 3:1-7) | జీవముగల దేవుని వాక్కు అను రెండంచుల ఖడ్గము<br>(మత్తయి 4:3-10) |
| వినాశకుడు<br>లూకా 22:31<br>1 పేతురు 5:8<br>ప్రకటన 9:11<br>యోబు 1, 2,అ॥ | శరీరము / కుటుంబము | అనారోగ్యములు /శ్రమలు | శరీరమును బాధించి, కుటుంబమును ఛిన్నా భిన్నము చేసి భక్తిలో దిగజారునట్లు చేయుట | యోబు<br>(యోబు 1,2 అ॥) | అన్ని సమయములందును అన్ని పరిస్థితులలోను సరిపడు దేవుని కృప<br>(2 కొరింథి 12: 7-10) |
| ఈ లోకాధికారి<br>యోహాను 12:31; 14:30<br>1 తిమోతి 3:6-7<br>సామెతలు 16:18<br>1 యోహాను 5:19 | చిత్తము / మనస్సు | అహంభావము, గర్వము | దేవుని చిత్తము కంటె స్వచిత్తమును ఎక్కువగా ప్రేమించునట్లు చేయుట | దావీదు<br>(1 దినవృ. 21: 1-19) | పరిశుద్ధాత్మ కలిగించు దీనత్వము, సాత్వికము, విధేయత<br>(పేతురు 5:5-6<br>2 కొరింథీ 7:1) |
| అపవాది<br>2 కొరింథీ 2:10-11, 7:10<br>ప్రకటన 12:10<br>జకర్యా 3 అ॥ | హృదయము / మనస్సాక్షి | అపవాదులు, నిందలు, అవమానములు, నిందారోపణ | తనకు తాను కించపరచుకొనునట్లు ఆత్మన్యూనత లోనికి నడిపించి భక్తి పట్ల విముఖత, ఏవగింపు కలిగించుట | ప్రధాన యాజకుడైన యెహోషువ<br>(జకర్యా 3 అ॥) | మన పక్షముగా తండ్రి యొద్ద విజ్ఞాపనచేయు ఉత్తరవాది<br>(1 యోహాను 2:1-2) |

# సత్యసువార్త చాటుదాం....



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్, నెల్లిమర్ల, విజయనగరం.

అల కాకోలం విన్నది - ఏలియాకు - ఆహారం - అందించమన్న
మన అత్యున్నత దేవుని - ఆదేశమును.

అడవిలోన మృగరాజు - విన్నది - సింహపుబోనులో -
సంరక్షించమన్న
మన సర్వేశ్వరుని ఆనను.

అలల హెూరెత్తించు - సముద్ర తుఫాను విన్నది - ఆగి
నిమ్మళించుమన్న
మన సర్వోన్నతుని - సత్యవాక్కులను.

అలనాడు సముద్రమత్స్యమం విన్నది - సముద్రాన త్రోయబడిన
యోనాను - మ్రింగి వేయమన్న - మహిమాన్వితుని ఆదేశమును.

అపర సృష్టకర్తయైన - ఆది దేవుని - ఆనను - మనుజులెందుకు
-వినకున్నారు? సత్య సువార్త చాటుమన్న - సత్యవాక్కులను?
అందుకే - పదండి ముందుకు - సకల లోకానికి -
సత్య సువార్త చాటుదాం.

# ఎపిఆర్ఓ ప్రభుదాస్‌కు ప్రశంసా పత్రం



విజయనగరం వాసి కంటోన్మెంటు సి.బి.కాలనీకి చెందిన సిహెచ్.ప్రభుదాస్ గణతంత్రి దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం జిల్లా కలెక్టరు డా.యన్.యువరాజ్ నుండి ప్రశంసా పత్రం పొందారు. విశాఖపట్నం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖలో సహాయ పౌరసంబంధాల అధికారి పనిచేస్తున్న సిహెచ్.ప్రభుదాస్, సమాచార శాఖకు చేస్తున్న ఉత్తమ సేవలు గుర్తించి 67 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్సులో విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌డా.ఎన్.యువరాజ్ నుండి ప్రశంసా పత్రాలను పొందారు.

# బోధల్తో బోల్తా కొట్టిస్తూ.. బతుకీడుస్తూ బ్రతికేస్తున్న దుర్బోధకులు... మోసగాళ్లు!

## 'ప్రార్ధనా తైలం' అంటూ కొబ్బరి నూనె డబ్బాలు!!

### ప్రార్ధనా తైలాలుంటాయా? ఉండవు గాక ఉండవు

సంఘ పెద్దలను పిలువనంపి.. వారిచే 'నూనె రాసి' (ఏ నూనె అన్నది బైబిల్లో చెప్పబడలేదు) 'దేవునికి' ప్రార్ధన చేయాలని దేవుడు వ్రాయించారు. అది చదివి గ్రహించేపాటి జ్ఞానం లేనోళ్లు ఇలా 'ప్రార్ధనా తైలాలు' అమ్ముకుంటారు. కొందరికి అది తప్పని తెలిసినా 'ధనాపేక్షే' వారిని జయించేస్తుంది. ధన సంపాదనకై మోసాలు చేస్తున్నారు. బైబిల్లోగల లేఖన భావమెరుగని వారిని సులువుగానే బురిడీకొట్టిస్తున్నారు. విశ్వాసులూ.. జరజాగ్రత్త! లేఖనాలను జాగ్రత్తగా చదివి గ్రహించండి.

# చాకిరేవు

-ఎడిటర్

స్వస్థపరచే శక్తి దేవునికి ఉందన్నదే మన విశ్వాసం. వ్యాధికి 'తగిన నూనె' రాసి దేవునికి ప్రార్ధిస్తే తగ్గుతుందన్నది వాక్యభావం. అలా రాసేందుకు సంఘ పెద్దల్ని పిలువమనీ చెప్పింది దేవుని మాట. ఎందుకంటే రోగం ఉన్నవారు పెద్దలయొద్దకు వెళ్లలేరు. ఇది రోగం తగ్గుందుకు దేవుడు ఏర్పరచిన క్రమం. దాన్ని మాత్రమే మనం పాటించాలి. అక్రమం చేయుట సాతానుది వాడి సంబంధీకులది. మునుపు ఎందరో స్వస్థతావరంగల భక్తులని డబ్బా కొట్టించుకుని జబ్బులతోనే చనిపోయారు. వారి కుటుంబీకులూ జబ్బులతోనే చచ్చారని తెలుగు రాష్ట్రాల్లో వాక్యమెరిగిన వారిలో చర్చలు జరుగుతూనే ఉన్నాయి. అవి మీ దృష్టికి రాలేదా? లేక మీకవి నిజాలనిపించట్లేదా?

విశ్వాసులూ..! దేవుని మాటలే మనకు శిరోధార్యం. 'నూనె డబ్బాలు' అమ్ముకునే మోసగాళ్ల మాయలో పడి ఆ డబ్బాలు కొనకండి. కొని, వారిని ఆస్తిపరులుగా మార్చకండి. 'నూనె డబ్బాలు' వారు అమ్మితేనే పనిచేస్తాయా? మీరు తెచ్చుకున్న డబ్బాకు వారు ప్రార్ధిస్తే వారు చెప్పే శక్తి దానికి రాదా? ఆలోచించాలి! అసలు ఆ డబ్బాలకు ఏ శక్తైనా ఉంటేనే కదా? వచ్చేది! శక్తి ఉన్నది దేవునికే సుమా! "నీ వాక్యమే సర్వశరీరమునకు ఆరోగ్యమునిచ్చును" అన్నది దేవోక్తి. దేవుని మాట (వాక్యం) బట్టి 'రోగానికి తగిన నూనె' సంఘ పెద్దలు రాయాలి. అది ఔషధం. ఆ తర్వాత దేవునికి ప్రార్ధన చేయాలి. దేవుడు రోగిని లేపును అని బైబిలు ఘంటాపథంగా చెబుతుంది. అయినా, దేవుడు స్వస్థత చేయకపోతే నమ్మరా? జరిగితేనే నమ్ముతామంటే.. దాన్ని భక్తి అంటారా? దేవుని సేవకులు రోగాలతో చనిపోయినట్లు బైబిల్లో మీరెప్పుడూ చదవలేదా?

దేవుని పిల్లలం మనం. ఎవరికి వారే ఆయన దృష్టిలో గొప్పవాళ్లం. ఎవర్నీ గొప్పవారని తలంచి మోసపోకండి. మా దృష్టికొచ్చిన నూనెలమ్ముకునే వ్యాపారుల ఫోటోలతోబాటు ఏ నూనె దేనికి ఉపయోగపడుతుందన్న వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. సత్యాసత్యాలు మీరు గ్రహించారని నమ్ముతూ...

**తైలం అంటే కొబ్బరినూనె కానేకాదు. నువ్వుల నూనె అన్నది ఎందరికి తెలుసు?**

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును




☀ బైబిల్‌ని మొదటి సారి ఇంగ్లిష్‌లోకి అనువధించింది 1382లో. ఆ పనిచేసింది జాన్ విక్లిఫ్ అనే వ్యక్తి.



☀ కుడి ఊపిరితిత్తి ఎడమ దానికంటే ఎక్కువ గాలి పీల్చుకుంటుంది.

☀ ఎక్కువ బ్యాంకు దోపిడీలు జరిగేది శుక్రవారం అని ఒక సర్వేలో వెల్లడైంది. అది కూడా తొమ్మిది నుంచి పన్నెండు గంటల మధ్యే. ఆ రోజు, ఆ సమయం ప్రత్యేకించి నిర్ణయించుకున్నారో లేదో కాని, చాలా సంఘటనలు ఆ రోజే జరగటం కాకతాళీయమేనని కూడా ఆ సర్వేలో వెల్లడించారు.





☀ తోక చుక్కలు సూర్యుడికి దగ్గరవుతున్న కొద్దీ వాటి తోక పొడవు పెరుగుతుంటుంది. కొన్ని తోకచుక్కల పొడవు కోటి కిలోమీటర్లు ఉంటుంది.

☀ ఇటలీలోని సియాన్‌లో వేశ్యలు 'మేరీ' అనే పేరు పెట్టుకోవటం చట్ట విరుద్ధం. ఆ పేరుతో వ్యభిచారం చేసే మహిళలను కఠినంగా శిక్షిస్తారు.



అమెరికాలో తొలిసారి డాలర్ వినియోగంలోకి వచ్చింది 1794లో. మొట్టమొదటి అమెరికా డాలర్ నాణెం వెండితో తయారయింది

☀ న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మొదట ఓ చిన్న కాఫీషాప్‌గా ప్రారంభమైందట.

☀ ఆంగ్ల అక్షరం 'ఏ'తో మొదలయ్యే అన్ని దేశాల పేర్లు 'ఏ'తోనే ముగుస్తాయి. అలా ముగిసిపోని ఒకే ఒక్క దేశం ఆఫ్ఘనిస్తాన్.

☀ నైలునది పొడవు 6695 కిలోమీటర్లు.

☀ అంగారకుడి పై నుంచి చూస్తే భూమి కూడా చంద్రుడి లాగా రోజుకో రకంగా కనబడుతుంది. అంటే చంద్రవంక లాగా భూవంక అనొచ్చన్నమాట.

☀ బాగా చక్కెర కలిపిన నీళ్లలో కోడిగుడ్డు వేస్తే తేలియాడుతుంది.



ఐదువందల మందిలో ఒకరికి ఒక కన్ను నీలం రంగులో, మరో కన్ను బ్రౌన్ కలర్‌లో ఉండే అవకాశం ఉంది.



☀ అమెరికా జాతీయ జెండాను ఎవరు కనిపెట్టారో స్పష్టంగా ఎవరికీ తెలియదట.



☀ మైఖేల్ జాక్సన్‌కు ఇష్టమైన కార్టూన్ పాత్రలు... మిక్కీ మౌస్, పీటర్ పాన్.

☀ గద్దలో ఎంతో శక్తి ఉంటుంది. అది జింకపిల్లను చంపి, దాన్ని కాళ్లతో పట్టుకుని గాల్లో ఎగిరిపోగలదు



క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
1-15 ఫిబ్రవరి 2016

# ధనాపేక్ష



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

'ధానపేక్ష' అనేది సమస్తమైన కీడులకు మూలము. లోకములో అనేకమైన నేరములకు ఘోరములకు ధనాపేక్షే కారణము. దొంగతనములు, దారిదోపిడీలు, హత్యలు, అత్యాచారముల వంటి నేరములకు ధనాశే మూలము. రోడ్డుమీద వెళ్తున్న వారిని కత్తిచూపి బెదిరించి వారియొద్ద ఉన్న డబ్బు, నగలు దోచుకొని చంపివేస్తున్నారు. ధనాశ భయంకరమైన పాపము. దాని వలన కీడు కలుగుతుంది. ధనమును ఆశించి రక్షింపబడిన దేవుని బిడ్డలు కూడా కొన్నిసార్లు భ్రష్టులైపోతున్నారు. విశ్వాసము నుండి తొలగిపోతారు.

**"ధనవంతులగుటకు అపేక్షించువారు శోధనలోను, ఉరిలోను, అవివేకయుక్తములును హానికరములునైన అనేక దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను నాశనములోను ముంచివేయును. ఎందుకనగా ధానపేక్ష సమస్తమైన కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి విశ్వాసమునుండి తొలగిపోయి నానాబాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి".** – 1తిమోతి 6:9,10

**"ధనమును నమ్ముకొనువాడు పాడైపోవును".**

– సామెత 11:28

కాబట్టి విశ్వాసి దృష్టి ధనము మీద కాదు దేవుని మీదే ఉండాలి. దేవుడు నాకు సేవాదర్శనము అనుగ్రహించిన మొదటి దినము నుండి ఈ రోజు వరకు దేవునిపైనే దృష్టి నిలిపి విశ్వాసముతో సేవ చేస్తున్నాము. దేవుని ప్రేమించాను. నా గురి, ధ్యేయము, దేవుని మీదే నిలిపి విశ్వాసముతో ముందుకు సాగుతుండగా దేవుడు నాకే కొదువ లేకుండా నన్నెంతో గొప్పగా ఆశీర్వదించాడు. దేవునికి స్తోత్రము! హల్లెలూయ!!

"కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును".

– మత్తయి 6:33

కొందరు సేవ అని ఆరంభిస్తారు. వారి దృష్టి దేవుని మీద కంటే ధనము మీదే ఉంటుంది. నశించిపోతున్న ఆత్మల పట్ల భారముండదు. అందుకే వారి పరిచర్యలు అభివృద్ధిపొందవు. ఎవరు కూడా దేవునికి సిరికి దాసులుగా ఉండలేరు.

దేవునియందు భయభక్తులు గలవారికి ఏదీ కొదువ ఉండదు. సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్ప లాభసాధనము. కాబట్టి విశ్వాసి దేవుడిచ్చిన ఆశీర్వాదములతో తృప్తి కలిగి జీవించాలి.

**"సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్ప లాభసాధనమైయున్నది. మనమీలోకములోనికి ఏమియు తేలేదు. దీనిలోనుండి ఏమియు తీసికొనిపోలేము. కాగా అన్నవస్త్రములుగలవారమై యుండి వాటితో తృప్తిపొందయుందుము".** – 1తిమోతి6:6,7,8

కొందరు దేవుడనుగ్రహించిన వాటితో తృప్తికలిగియుండరు. ఇంకా సంపాదించాలనే దురాశకలిగియుంటారు. దురాశ దుఃఖమునకు చేటు.

**"దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును".** – యాకోబు 1:15

పరిశుద్ధగ్రథమై 1 రాజులు21వ అధ్యాయములో ఆహాబురాజు దురాశతో నాబోతు ద్రాక్షతోట నాశించి, అతడు నిరాకరించినందుకు నాబోతును చంపిస్తాడు. దేవుడు ఆహాబును శిక్షిస్తాడు. ఆహాబురాజు మరణిస్తాడు. దురాశ గర్భము ధరించి పాపమును కంటే, పాపము పరిపక్వమై మరణమును కన్నది. అందుకే దైవభయము కలిగియుండాలి. నీలో కలిగే ప్రతి కోరిక నెరవేర్చుకోవాలని దురాశతో ఉండకు. పరుల సొమ్ము ఆశిస్తే అది నీకు క్షేమకరముకాదు గాని కీడు, శిక్ష, శాపమునకు కారణమౌతుంది.

**"ఆహాబు నాబోతును పిలిపించి – నీ ద్రాక్షతోట నా నగరును ఆనుకొనియున్నది గనుక అది నాకు కూరతోటకిమ్ము దానికి ప్రతిగా దానికంటె మంచి ద్రాక్షతోట నీకిచ్చెదను, లేదా నీకు అనుకూలమైన యెడల దానిని క్రయమునకిమ్మని అడిగెను. అందుకు నాబోతు – నా పిత్రార్జితమును నీకిచ్చుటకు నాకు ఎంత మాత్రమును వల్లపడదని చెప్పగా– నా పిత్రార్జితము నీకియ్యనని యెజ్రాయేలీయుడైన భాబోతు తనతో చెప్పిన దానిని బట్టి ఆహాబు మూతి ముడుచుకొనిన వాడై కోపముతో తన నగరునగు పోయి మంచము మీద పరుండి యెవరితోను మాటలాడకయు భోజనము చేయకయు ఉండెను".** – 1రాజులు 21:2-4

ఆహాబు భోజనము చేయక అలిగి పడుకున్నప్పుడు దుర్మార్గురాలైన యెజెబెలు రాణి కుయుక్తులతో కొన్ని ఎత్తులు వేసి నాబోతును రాళ్లతో కొట్టి చంపించి ఆ తోటను ఆహాబురాజు వశము చేస్తుంది. దీనిని చేసినందుకు ఆహాబు భయంకరమైనశాపమునకు గురయ్యాడు. కాబట్టి పరుల సొమ్ము ఆశించకు. ఇతరులకు సంబంధించినవి ఏవైనా నీ వశము చేసికొనుటకు ప్రయత్నించకు. ఆహాబు రాజైయుండి సామాన్యుని ద్రాక్షతోట ఆశించడం ఎంత దురాశ. పాపము చేస్తే దాని చేదు ఫలము అనుభవించవలసిందే.

**"యెహోవా సెలవచ్చినదేమనగా – దీని స్వాధీన పరచుకొనవలెనని నీవు నాబోతును చంపితివిగదా. యెహోవా సెలవిచ్చినదేమనగా – ఏ స్థలమందు కుక్కలు నాబోతు రక్తమును నాకెనో ఆ స్థలమందే కుక్కలు నీరక్తమును నాకునని అతనితో చెప్పెను".**

– 1రాజులు21:19

వాక్యము ధ్యానిస్తున్న నీలో దురాశ, పరుల సొమ్ము నాశించడం వంటి పాపాలుంటే తొలగించుకోవాలి. నీకు కావలసినవన్నీ దేవుడు ధారాళముగా అనుగ్రహిస్తాడు. మన కొరకు తన ప్రియకుమారుడైన యేసుక్రీస్తును అనుగ్రహిస్తే ఆయనతో పాటు సమస్తమును ఇస్తాడు. ప్రార్థనతో విశ్వాసముతో పొందాలి.

**"తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరికొరకు ఆయనను అప్పగించినాడు. ఆయనతోపాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు?"** – రోమా 8:32

ఒకసారి ఒక సహోదరి నాదగ్గరకు వచ్చి – అమ్మా, నా భర్తకు లంచము తీసుకోవడం చేతకాదు; ఆయనతో పనిచేసేవారందరు లంచములు తీసికొంటూ ఎంతో సంపాదిస్తున్నారు. నా భర్తకు తెలివిలేదు ప్రార్థనచేయండి అంది. నీ భర్తకు కాదు నీకు తెలివిలేదని చెప్పి కౌన్సిలింగ్ చేసాను. ధనాశ కీడుకు మూలము. ధనాశతో నీ భర్త లంచగొండిగా మారి పట్టుబడితే ఉన్న ఉద్యోగము పోతుంది. కుటుంబము మీదికి దేవుని శాపము వస్తుంది. జాగ్రత్త! అలాంటి తలంపులు నీ మనసులోనుండి తీసివేయి. ఇతరుల కష్టార్జితము, వారి చెమట లంచముగా మీ యింటికి వస్తే అది నీకు కీడు కలుగజేస్తుంది. నెమ్మది ఉండదు.లంచము తీసికోవడము దేవునికి అసహ్యము. అట్టివారి నోరు మంటితో నింపబడుతుందని వాక్యములో ఉంది. కాబట్టి దైవభయము కలిగి దేవుడు నీకిచ్చిన వాటితో తృప్తికలిగి యుండుమని హెచ్చరించి కౌన్సిలింగ్ చేసి ప్రార్థించి పంపాను. దేవుని కృపద్వారా ఆమె మారుమనస్సు పొంది బాప్తీస్మము తీసుకొంది.

కొందరు స్త్రీలు భర్తలను నెమ్మదిగా ఉండనివ్వరు. తృప్తిలేని జీవితములో ఏమి సంపాదించావు అంటూ భర్తలను వేధిస్తుంటారు. అట్టివారు దేవుని శిక్షకు గురవుతారు. తృప్తికలిగి యుండడము నేర్చుకొవాలి. సత్రుప్తి సహితమైన దేవభక్తి గొప్పలాభము, ఆశీర్వాదకరము. అది నీకు నెమ్మది, సమాధానమునిస్తుంది. నీవెంత సంపాదించినను, ఎంత కూర్చుకొన్నా ఒక రోజు వాటన్నిటిని వదలిపోవాల్సిందే. అక్రమ మార్గములో మోసముతో కోట్లు సంపాదించినను పట్టుపడితే శిక్షతప్పదు. జైలు జీవితము చిప్పకూడు తప్పదు. ఎంతోమంది వైట్ కాలర్ నేరస్థులు పట్టుబడి జైలు పాలవుడము వార్తపత్రికలలో ప్రతి దినము చూస్తూనే ఉన్నాము. కొందరు ధానశతో కల్తీ వ్యాపారములు చేస్తున్నారు. పాలలో నీళ్లు, గోధుమ పిండిలో బ్లీచింగ్ పౌడర్, ధనియాల పొడిలో గుఱ్ఱపు పేడ పొడివేసి కలుపుతున్నారట. పసుపు కారం పొడి, టీ పౌడర్ అన్నిటిలో కల్తీనే. మోసముతోనిండిన లోకమిది. ధనసంపాదనకు ఆహావస్తువులను కూడా కల్తీ చేస్తున్నారు. మోసముతో సంపాదించిన ధనము క్షీణిస్తుంది. నీవు యాథార్థముగా సంపాదించిన నీ కష్టార్జితమే నిలుస్తుంది. నీ చేతుల కష్టార్జితము దేవుడు దీవిస్తాడు. అత్యాశతో మోసము చేయడము తప్పు. ధనాశ నిన్ను శోధనలో కీడులో పడవేస్తుంది. అప్పుడు నీ డబ్బు అక్కరకు రాదు నిన్ను రక్షించడానికి. అందుకే ధన వ్యామోహమును వదలిపెట్టాలి. ఒకడు సర్వలోకము సంపాదించుకొని దేవుని విశ్వసించక ప్రాణము కోల్పోతే లాభమేంటి?

**"ఒకడు సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొనుట వానికేమి ప్రయోజనము?".**

– మార్కు 8:36

ఒక కసాయి తల్లి డబ్బులు కొరకు కన్న బిడ్డను వ్యభిచార కూపములోకి అప్పగించిందని టి.వి. వార్తల్లో చూపించారు. ధనాశ అనే మహా పాపమును కూకటి వ్రేళ్లతో సహా పెకిలించి నిర్మూలించాలి. ధనాశ వలన నీకు శిక్ష శాపము కీడు నష్టము వాటిల్లితుంది. దీనికి పరిశుద్ధ గ్రంథములో అనేక నిదర్శనములు ఉన్నాయి.

గేహాజీ ఎలీషా ప్రవక్త యొక్క శిష్యుడు. ఎలీషా ప్రవక్త యొక్క మాటప్రకారము సిరియా రాజు సైన్యాధిపతియైన నయమాను ఏడు సార్లు యొర్దాను నదిలో మునిగి కుష్ఠరోగము నుండి శుద్ధుడవుతాడు.అందుకు కృతజ్ఞతగా బహుమానములు తీసికోమంటే ఎలీషా ప్రవక్త తీసికోడు. కాని ఎలీషా సేవకుడైన గేహజీ – బహుమానములు నా యజమానుడు అంగీకరించలేదు నేను తీసికొంటానని నయమాను రథము వెనుక పరుగెత్తి యజమానుడు పంపాడని అబద్ధము చెప్పి వెండి వస్త్రములు ధనమును తెచ్చుకొని దాచుకుంటాడు. అది ఎలీషా ప్రవక్తకు తెలిసి గేహజీని శపిస్తాడు.

**"కాబట్టి నయమానుకు కలిగిన కుష్ఠ నీకును నీ సంతతికిని సర్వకాలము అంటియుండును అభి అచెప్పగా వాడు మంచువలె తెల్లనైన కుష్ఠము గలిగి ఎలీషా ఎదుట నుండి బయటికి వెళ్లెను".** – 2రాజులు 5:27

గేహాజీ ధానశతో కుష్ఠ రోగము తెచ్చుకున్నాడు. గేహజీ ఒక్కడు పాపము చేశాడు గాని కుటుంబమంతా శిక్షింపబడింది. ప్రవక్త దగ్గర పనిచేస్తూ దైవభయము లేకుండా పాపము చేసి శిక్షపొందాడు. (2రాజులు 5వ అధ్యాయం)

**ఆకాను – దేవుడు ముట్ట వద్దని సెలవిచ్చినను దేవుని మాట త్రోసిపుచ్చి శపితమైన దోపుడు సొమ్ములో నుండి ఒక షీనారు పై వస్త్రమును, రెండు వందల తులములు వెండిని యేబడి తులముల బంగారు కమ్మిని తీసికుంటాడు. ఆకాను ఒక్కడు పాపము చేశాడు గాని ఆకానుతో పాటు కుటుంబమంతా రాళ్లతో కొట్టబడి చంపబడింది.** (యెహోషువా 7వ అధ్యాయము)

**యేసుప్రభువు శిష్యులలో ఒకడైన ఇస్కరియోతు యూదా 30 వెండినాణెములకు ప్రభువును అమ్ముకున్నాడు. యూదా 31/2 సంవత్సరాలు ప్రభువుతో ఉన్నాడు. అపొస్తలుడిగా పిలువబడ్డాడు గాని ధనాశతో ప్రభువునే అప్పగించి విశ్వాసభ్రష్టుడై ఆత్మహత్య చేసికొని చనిపోయాడు.** (మత్తయి 27:3-5)

**అననీయ సప్పీరాలు తమ పొలమును అమ్మి దాని వెలలో కొంత దాచుకొని కొంత తెచ్చి అపోస్తలుల పాదముల యొద్ద పెడతారు. పరిశుద్ధాత్మతో నిండుకొనిన పేతురు గ్రహించి – వారితో మీరెందుకు పరిశుద్ధాత్మను మోసపుచ్చుటకు, సాతాను చేత ప్రేరేపింపబడ్డారు. మీరు మనుష్యులతో కాదు దేవునితోనే అబద్ధమాడారు అని చెప్పగానే, ఆ మాటలు వింటూనే ప్రాణము విడిచారు. అననీయ సప్పీరాలు ఏకమై అబద్ధమాడి ఇద్దరు మరయించారు.** (అపొ.కా. 5:1-5)

నా తండ్రిగారైన పాస్టర్ ఎ.ఎన్.మాథ్యూగారు 19 సంవత్సరాల యౌవన ప్రాయములో దేవుని దర్శనము, పిలుపు పొంది ఆంధ్రరాష్ట్రములో సువార్త అందించాలని సమస్తమును విడిచిపెట్టి కేరళ నుండి బయలుదేరుతుండగా మా నాన్నగారి తల్లి ఆయనను దగ్గరకు పిలిచి – నీవు దేవుని డబ్బు ఏదీ ఆశించకు, తీసుకోవద్దని చెవిలో చెప్పిందట. మా నాన్నగారు ఆమె మాటను అక్షరాలా ఆచరించాడు. ఆయన దేవుని పైనే దృష్టియుంచి ధనమును ఆశించక యథార్థముగా నిష్టతో దేవుని సేవ జరిగించాడు. అందుకే ఆయన సంతానమును దేవుడెంతో దీవించాడు. ఆయన ఆకలిదప్పులతో వస్త్రహీనతతో కన్నీళ్ళతో వ్యాధి బాధలతో ఎంతో ప్రయాసముతో దేవుని సేవించాడు గాని ఆయన సంతానమైన మమ్మును దేవుడు అవధులు లేకుండా ఆశీర్వాదించాడు. దేవునికి స్తోత్రం!

అయితే మా నాన్నగారితో పాటు మరియొక వ్యక్తికూడా వచ్చాడట. ఆయన అవివాహితుడు. పిల్లలున్నారు. నాన్నగారితో కలిసి సేవలో జతపనివాడుగా ఉన్నాడు. నాన్నగారికి నశించిపోయే ఆత్మల భారము ఉంది. ప్రార్థన చేస్తుంటే దేవుడు అద్భుతములు చేస్తున్నాడు. రోగులు స్వస్థత పొందుతున్నారు. అనేకులు రక్షింపబడుతున్నారు. మా నాన్నగారితో సేవలో సహకరిస్తున్న ఆ వ్యక్తి దృష్టి దేవుని మీద లేదు. ధనము మీదే ఉంది. ఎప్పుడు ఎవరేమి ఇస్తారని వారి చేతుల తట్టే చూసేవాడట. ఆయనలో ఉన్న ధనాశను మా నాన్నగారు గమనించి నీవు ఎప ్పుడూ డబ్బు గురించి ఆలోచిస్తున్నావు; గేహాజీకి వచ్చినట్లు కుష్ఠవస్తుంది జాగ్రత్త! అని హెచ్చరించాడట. ఆ దైవజనుని మాట చొప్పున అతనికి కుష్ఠవ్యాధి వచ్చి రెండు నెలలకే స్వస్థలమునకు వెళ్లిపోయాడు. అక్కడే మరణమైనాడు. చూశారా ఎంతటి ఘోరమైన దుస్థితిని అనభవించాడో. దేవుని కంటే ధనమును ఎక్కువగా ప్రేమించి శాపగ్రస్తుడయిపోయాడు, మరణించాడు.

మా తండ్రిగారు యథార్థముగా ఆరంభించిన సేవ నేటివరకు కొనసాగుతూనే ఉంది. కుటుంబమంతా సేవలో వాడబడుతున్నారు. ఎంతటి ధన్యత, ఆయన పిల్లపిల్లతరము దీవింపబడింది. దేవుని సేవించే కాపరులు, సేవకులందరూ మీ దృష్టి దేవుని మీద పెట్టండి, ధనము మీద కాదు. నశించిపోతున్న ఆత్మల పట్ల భారము కలిగి సేవచేయాలి. కొందరు సేవకులు ప్రసంగమునకు ముందే డబ్బుగురించే మాట్లాడుతుంటారు. వారి అకౌంట్ నెంబర్లు చెపుతారు. నేనయితే ధనంపై దృష్టి పెట్టను. దేవుని తట్టు చూస్తాను. దాదాపు 20 సంవత్సరాలుగా విశ్వాసముతో నిర్మలమైన మనస్సాక్షితో యథార్థముగా దేవుని సేవిస్తున్నాను. దేవుడే నా ప్రతి అవసరమును తీరుస్తున్నాడు. నేను దేవుని వెంబడిస్తే ధనమే నన్ను వెంబడిస్తుందని నా విశ్వాసము. జనముల ఐశ్వర్యము నీ యొద్దకు తేబడుతుంది. సముద్రము వ్యాపారము నీ వైపు త్రిప్పబడుతుంది. అంధకారములో దాచియుంచిన ధనమును రహస్య స్థలమందలి నిధులనిస్తాడు. అప్పగింపుమని ఉత్తర దిక్కునకు బిగబట్ట వద్దని దక్షిణ దిక్కునకు ఆజ్ఞాపిస్తాడు. పరిశుద్ధ గ్రంథములో ఎన్నో వాగ్దానములు ఉన్నాయి. దేవుని వాగ్దానములు ఎత్తిపట్టి ప్రార్థించినప్పుడు ప్రతి అవసరము తీరిపోతుంది. క్రీస్తులో నీకు చాలినంత ఐశ్వర్యముంది.

**"దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును."** ఫిలిప్పీ 4:19

దేవునియందు భయభక్తులు కలిగియుంటే, దేవుడు నిన్ను క్రమక్రమముగా దీవిస్తాడు. ఇస్సాకుకు దేవుడు క్రమక్రమముగా ఆశీర్వదించాడు.

**"ఇస్సాకు దేశమందున్న వాడై విత్తనము వేసి ఆ సంవత్సరము నూరంతల ఫలముపొందెను. యెహోవా అతనిని ఆశీర్వదించెను గనుక ఆ మనుష్యుడు గొప్పవాడాయెను. అతడు మిక్కిలి గొప్పవాడగువరకు క్రమక్రమముగా అభివృద్ధిపొందు వచ్చెను."**

– ఆది.కా. 26:12,13

యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యమిస్తుంది. అందుకే మన దృష్టి దేవుని మీద నిలపాలి. దేవుడు నిన్ను తన రూపములో సృజించుకొని నీ కొరకు ప్రాణము పెట్టి నిన్ను రక్షించింది. దేవునిని వెంబడించడానికే గాని ధనమును వెంబడించడానికి కాదు. అంటే కష్టపడకుండా సోమరిగా కూర్చుంటే కుదరదు. నీ జీవనోపాధి కొరకు శ్రమించాలి, పనిచేయాలి, ప్రార్థించాలి. అప్పుడు దేవుడు దీవిస్తాడు. నీతిమంతులు వారి పిల్లలను ఆస్థికర్తలుగా చేస్తారు. సోమరివాడు ఆశపడతాడు గాని ఏమీ పొందడు. ఈ లోకరీతిగా ధనము సంపాదించుకున్నవారు గర్విష్ఠులైయుండక అస్థిరమైన ధనమును నమ్ముకొనక దేవునియందు నమ్మికయుంచాలి.

**"ఇహమందు ధనవంతులైనవారు గర్విష్ఠులుకాక, అస్థిరమైన ధనమందు నమ్మికయుంచక, సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారళముగా దయచేయు దేవునియందే నమ్మికయుంచుడని ఆజ్ఞాపించుము".** – 1తిమోతి 6:17

**"ధనము హెచ్చినను దానిని లక్ష్యపెట్టకుడి".**

– కీర్తన 62:10

లూకా సువార్త 12వ అధ్యాయములో ఒక ధనవంతుడు – ప్రాణమా, తినుము, త్రాగుము, సుఖించుము, సంతోషించుమని ప్రాణముతో అంటున్నాడు. దేవుడతనిని వెఱ్ఱివాడా, ఈ రాత్రి నీ ప్రాణము పోతే నీవుఎ సిద్ధపరీంనవి ఏమవుతాయి అంటాడు.

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# ఉత్తర సర్కారుల బాప్టిస్టు సంఘముల సాంవత్సరిక మహాసభ


రెవ.వి.విజయ్‌కుమార్


బాప్టిస్ట్ సంఘ నాయకులు


టి.డి.ఎస్.కుమార్

**61 వ, మహాసభ** (శ్రీకాకుళం)

**61 వ, మహాసభ** (శ్రీకాకుళం)


మెమెంటో అందుకుంటున్న ఉత్తర సర్కారుల అధ్యక్షులు రెవ.వి.విజయ్ కుమార్


సన్మానింపబడుతున్న రెవ.డేవిడ్ విక్టర్


సన్మానింపబడుతున్న రెవ.ప్రసన్న కుమార్


ప్రసంగిస్తున్న ( ఇన్‌సెట్‌లోను) రెవ.డేవిడ్ విక్టర్


సన్మానింపబడిన సేవకులు, పాస్టర్లు

**శ్రీకాకుళం :** ఉత్తరాంధ్ర బాప్టిస్టు సంఘ నాయకులు రెవ.వింజమూరి విజయ కుమార్ శర్మ, బ్రదర్ టి.డి.ఎస్.కుమార్‌ల ఆధ్వర్యంలో బ్రదర్ ఎ.డి.కె.జాన్ కన్వీనర్‌గా 'ఉత్తర సర్కారుల బాప్టిస్టు సంఘముల సాంవత్సరిక మహాసభ శ్రీకాకుళం తెలుగు బాప్టిస్ట్ చర్చ్ నందు జరిగింది. బాప్టిస్టు సంఘాలు నిర్వహించే ఈ సభ 61వ, మహాసభ. రెండవ రోజు (జనవరి 16) న విశాఖలోనున్న ప్రముఖ బాప్టిస్ట్ సంఘం 'ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్' కాపరి రెవ.డేవిడ్ విక్టర్ వాక్యమందించారు.

ఉత్తర సర్కారు బాప్టిస్టు సంఘముల కన్వెన్షన్ అధ్యక్షులు రెవ.వింజమూరి విజయకుమార్ శర్మ, కార్యదర్శి బ్రదర్ టిడిఎస్ కుమార్ మరియు కోశాధికారి జి.హెరాల్డ్ విలియమ్స్ లు బాప్టిస్టు సంఘాల ఐక్యతకు కృషి చేసిన వారిలో ప్రముఖులని బాప్టిస్టు సంఘాల్లో గుర్తింపు పొందారు. బాప్టిస్ట్ ఆస్తుల పరిరక్షణ, సంఘాల క్షేమాభివృద్ధికై వారు ఎనలేని సేవలందిస్తారన్న సాక్ష్యాన్నీ కలిగున్నారు. '61వ, మహాసభ' పేరట అందరూ కలిసారు. అందుకు శ్రీకాకుళం చౌకీ బజార్‌లో నున్న తెలుగు బాప్టిస్ట్ చర్చ్ వేదికైంది.

కార్యక్రమంలో ఆరాధన, వాక్యం, ప్రార్థనలు మూడురోజుల పాటు జరిగాయి. భవిష్యత్తులో తాము చేయబోవు కార్యక్రమాలకు సంబంధించిన చర్చలు పాల్గొన్న నాటి ప్రముఖుల్లో జరిగాయి. అలాగే ప్రతి జిల్లాకు సంబంధించిన బాప్టిస్ట్ సంఘ ప్రముఖులను సన్మానించుట ప్రత్యేకతను చాటుకుంది. అలా సన్మానించబడినవారిలో అధ్యక్ష్యులు రెవ.వి.విజయకుమార్, సెక్రటరీ టిడిఎస్ కుమార్, బొబ్బిలి బాప్టిస్ట్ సంఘ పెద్ద యేసురత్నం, రెవ.ఎ.ఎస్.జె.డి.వి.ప్రసన్న కుమార్ మరియు 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు ఉన్నారు.


'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు కు సన్మానం



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.